بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR** Qadian

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 38
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

**23 సెప్టెంబర్, 2021 క్రీ, శ.**    **23 తబూఖ్, 1400 హి, శ.**

**15 సఫర్ 1443 హి, ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّھَا الَّذِیۡنَ اٰمَنُوۡا
لَا تُحَرِّمُوۡا طَیِّبٰتِ مَاۤ اَحَلَّ اللّٰہُ لَکُمۡ
وَلَا تَعۡتَدُوۡا ؕ اِنَّ اللّٰہَ لَا یُحِبُّ الۡمُعۡتَدِیۡنَ

అనువాదం: ఓ విశ్వాసులారా! మీ కొరకు అల్లాహ్ ధర్మబద్ధము చేసిన పరిశుద్ధ వస్తువులను అధర్మము అని నిర్ణయించకుడు. పరిమితులు దాటకుడు. నిశ్చయముగా అల్లాహ్ పరిమితులు దాటువారిని ప్రేమించదు. (మా ఇదాహ్:88)

ఇస్లాం మరియు విశ్వాసం అనగా దేవుని అభిప్రాయాన్ని ఏకీభవించడం అని అర్థం. ఇస్లాం గౌరవ మర్యాధలను పట్టించుకోని వారు ఎంతటి వారైనను అల్లాహ్ తాలావారి గౌరవ మర్యాధలను కూడ లెక్కచేయడు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌఊద్ వ మహ్దియే మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నేటి కాలంలో ఏనుగుల సైన్యం వలే ఇస్లాంపై దాడులు చేస్తున్నారు. ముసల్మానుల పరిస్థితి చాలా దయనీయముగా మారిపోయింది. ఇస్లాం నిస్సహాయస్థితికి చేరుకుంది. ఏనుగుల సైన్యం ఉత్సాహంగా ఉన్నది. కాని అల్లాహ్ తాలా మరల ఆ దృశ్యాన్నే పునరావృత్తం చేయాలని భావిస్తున్నాడు. పక్షుల ద్వారా మరల ఆదే విధముగా పని చేయించాలని చూస్తున్నాడు. మన జమాఅత్ అట్టి సైన్యాన్ని ఏ మాత్రం ఎదుర్కొనగలదు?. వారి ఐక్యత, బలం, ధనము ముందు మన పేరుకూడ సరిపోదు. కాని అల్లాహ్ తాలా ఏనుగుల సైన్యపు సంఘటనల గురించి ఎలాంటి సంతృప్తి కరమైన సూక్తులను అవతరించాడో మనం వీక్షించ వచ్చును. నాపై కూడ ఈ విధముగానే దైవవాణి అవతరించినది. దీనిని బట్టి చూసినచో దేవుని శక్తి సామర్థ్యాలు తమ పనిని కొనసాగిస్తున్నట్లు అర్థమవుతుంది. ఆ పవిత్ర ఖుర్ఆన్ పట్ల అభిమానం ఉన్నవారే ఈ విషయాన్ని నమ్మగలరు. ఇస్లాం పట్ల ప్రేమాభిమానాలు లేనివారు ఈ విషయాల పట్ల ఎన్నడు ఆసక్తిని కనబర్చెదరు?. ఇస్లాం మరియు విశ్వాసం అనగా దేవుని అభిప్రాయాన్ని ఏకీభవించడం అని అర్థం. ఇస్లాం గౌరవ మర్యాధలను పట్టించుకోని వారు ఎంతటి వారైనను అల్లాహ్ తాలావారి గౌరవ మర్యాధలను కూడ లెక్కచేయడు. అలాంటి వారు ఆధ్యాత్మికులు, ముసల్మానులు అనబడరు. దేవుని మాటలను చులకన భావంతో చూడకుము. పక్షపాత ధోరణితో సత్యాన్ని తిరస్కరించిన వారిని, శాంతియుత కాలంలో ఎవరు అవతరించ వలసిన అవసరం లేదని భావించేవారిని కరుణించబడుటకు అర్హులని భావించుము. ఎంతటి విచారం!. శత్రువుల ఎత్తుగడలకు ఇస్లాం ఏ విధముగా బలి అవుతుందో వారు గ్రహించడం లేదు. నలువైపుల నుండి ఇస్లాంపై దాడుల మీద దాడులు జరుగుచున్నాయి. కరుణా ప్రపూర్ణుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నారు. అయినా కూడ ఎవరు అవతరించ వలసిన అవసరం లేదని మాట్లాడు తుంటారు.

న్యాయ పరంగా వ్యవహరించడం వలన మనకు ఎక్కువ లాభాలు చేకూరును. దానితో మనమే ఎక్కువగా ప్రయోజనంను పొందవచ్చును. ఇతర మతాల వారిని ఓడించుటకు ఇది కూడ ఒక మార్గమే. ఎందుకనగా మన వద్ద నిజాలు, సత్యాలు, వాస్తవాలతో కూడిన ఒక ఖజానాయే గలదు. ఎన్నడు అంతరించిపోని ఒక పరంపరను మనం ఆ ఖజాన ద్వారా ప్రారంభించ వచ్చును. ఇందుకు భిన్నముగా ఆర్యులుగాని, ఫాద్రీలు గాని ఎలాంటి సత్యనిదర్శనాలను చూపించగలరు. ఫాద్రీలు గత 50 సంవత్సరాల నుండి ఎన్ని వాస్తవాలను చూపించారు. వారు కేవలం తిట్ల పురణాలు తప్ప మరేదైన చూపించారా?. రాబోవు కాలంలో కూడ వారు ఈ విధముగానే ప్రవర్తించెదరు. హిందువుల చేతిలో కూడ ఆరోపణలు తప్ప మరేమియును లేవు. ఒకవేళ ఏ ఫాద్రీనైన, ఏ ఆర్యుడినైన తమ మతపరమైన మహిమలను గాని, విశిష్టతలను గాని వివరముగా తెలియజేయమని పోటికి పిలిచినచో వారు నా ముందు ఒక్క క్షణం కూడ నిలువలేరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను.

**పాప విమోచన:**

ఒక మతానికి దేవుని గుర్తింపే ఒక ప్రాథమిక పునాది కావలెను. ఈ ప్రాథమికత సరికానంత వరకు ఇతర ఆచరణలు ఎలా పవిత్రం చేయబడుతాయి. క్రైస్తవులు ఇతర మతాల వారి ఆధ్యాత్మికతపై అనేక రకాల ఆరోపణలు చేస్తుంటారు. వారు రక్త సమర్పణ వంటి సిద్ధాంతాన్ని విశ్వసిస్తూ ఇతరులపై ఆరోపణలు చేస్తూంటారు. నాకు అర్థం కాని విషయం ఏమిటనగా, రక్త సమర్పణ వంటి సిద్ధాంతం ఉన్నచో మరి దేవుడు శిక్షిస్తాడనే భయం వారిలో ఎందుకు ఉంటుంది?. తమ పాపాలన్ని ఏసుక్రీస్తుపై వేయడం నిజం కాదా?. పైగా అతనిని శాపగ్రస్తుడిని చేశారు, మూడు రోజులు సమాధిలో ఉంచారు. ఇలాంటి స్థితిలో ఒకవైపు పాపాలకు బదులుగా శిక్షను అనుభవించినప్పుడు మరి రక్త సమర్పణ సిద్ధాంతం ఉండి ఏం ప్రయోజనం?. రక్త సమర్పణ సిద్ధాంతమే పాపాలకు దారులు తీస్తుంది. సిద్ధాంతం చాలా ప్రభావాన్ని చూపుతుంది అనేది ఒక సత్యం.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ప్రతి ముసల్మానుడు తప్పకుండా దానధర్మములు చేయవలెను :-

(1444) హజ్రత్ అబూ హురైరహ్ రజి యల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మానవులు నిద్ర నుండి మేల్కొనే సరికి ఇద్దరు దేవదూతలు అవతరించకకుండా ఉన్న ఏ రోజు కూడ లేదు. వారిలో ఒకరు ఇలా అంటారు. ఓ అల్లాహ్! ఖర్చు చేయువారికి ప్రతిఫలముగా తిరిగి ఇచ్చివేయుము అని దుఆ చేయును. అప్పుడు రెండవ దేవదూత "పిసినారి సంపద వ్యర్థమై పోవును" అని శపించును.

(1445) హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ముసల్మానుడు తప్పకుండా దాన ధర్మాలు చేయవలెను. అందుకు ప్రజలు ఓ దైవ ప్రవక్తా! దాన ధర్మాలు చేయలేని స్థితిలో ఉన్నవారు? అని విన్నవించుకోగా, హుజూర్ (స) ఇలా తెలిపారు. స్వయముగా ఏదేని కూలి పని చేసి, వచ్చిన డబ్బుతో స్వయముగా తాను ప్రయోజనాన్ని పొందుతూ కొంత భాగాన్ని దాన ధర్మము చేయవలెను. అందుకు ప్రజలు ఒకవేళ ఇందుకు కూడ స్థోమత లేనిచో అని విన్నవించుకోగా, అప్పుడు హుజూర్ (స) ఇతరుల సహాయం కోసం ఎదురు చూసేవారు కష్టాలలో ఉన్నవారిని ముందుగా ఆదుకోవలెను అని తెలిపారు. అందుకు ప్రజలు ఒకవేళ ఈ స్థోమత కూడ లేనిచో అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒక మంచి మాటపై నడుచుకొనుము. చెడు నడవడిక నుండి దూరము ఉండుము. ఇదే వారి కొరకు ఒక సద్కా (దాన ధర్మము) అన బడుతుంది.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ కాలంను గూర్చి ప్రస్తావించ బడుతుంది. హ్రజత్ ఉమర్ రజి కాలంలో ఒక యుద్ధం జరిగింది. దానిని రయే యుద్ధం అని పిలుస్తారు. రయే ఒక ప్రముఖ నగరం.......... రయే నగరంలో ఉండేవారిని రాజి అంటారు. ప్రముఖ ఖుర్‌ఆన్ విశ్లేషకులు హ్రజత్ ఇమాం ఫఖ్రురొద్దీన్ రాజి గారు ఈ రయే నగరానికి చెందినవారే.

ఆ తరువాత ఆజర్ బాయిజాన్ విజయం. ఈ యుద్ధం కూడ హిజ్రి 22వ సంవత్సరంలో జరిగింది. ఆజర్ బాయిజాన్ యుద్ధం కొరకు పతాకమును హ్రజత్ ఉమర్ రజి ఉత్బా బిన్ ఫరీద్ మరియు బకీర్ బిన్ అబ్దుల్లాహ్‌కు అప్పగించారు.

అమీరుల్ మోమినీన్ హ్రజత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి గవర్నర్‌గా సురాఖా బిన్ అమర్ అబ్రాజ్, ఆర్మీనియా, అర్మన్ నగర ప్రజలకు వ్రాత పూర్వకముగా తెల్పునదేమనగా, వారికి అభయము ఇవ్వడం జరుగుతుంది. వారి ప్రాణాలకు, వారి సంపదలకు, వారి మతాలకు ఎలాంటి హాని కల్గించబడదు. ఇతరులు దాడులు చేస్తున్నప్పుడు ఈ నగర వాసులు సైనికుల వలే పని చేయుదురు. పాలకుడి ఆదేశానుసారం ప్రతి పనిలో సహాయం అందించెదరు. సైన్యంలో పనిచేయువారిపై జిజియా విధించబడదు.

మెహ్‌ర్‌జాన్ మరియు ఖజఖ్ నగరాలు హల్వాన్ నుండి హమ్‌జాన్ వరకు ఉన్నటు వంటి విశాలమైన పర్వత ప్రాంతాలు. ఈ ప్రాంతంలో ఎన్నో నగరాలు మరియు పట్టణాలు ఉన్నాయి. ఆ తరువాత వారు ఇంకా ముందుకు వెళ్ళుచూ అస్ఫాన్ వైపు బయలుదేరినారు.

హ్రజత్ ఉమర్ రజి ముసల్మానులకు హితోపదేశం చేస్తున్నారు. చాలా శ్రద్ధగా వినండి. మీ వలే ఎన్నో జాతులు సైనిక బలాన్ని కల్గియుండేవి. మరియు గత అనేక మతాలు, జాతులు సుదూర ప్రాంతాల వరకు జయించారు. అల్లాహ్ శాషించే వాడు. తన వాగ్దానాన్ని నెరవేర్చేవాడు. ఒక జాతి తరువాత మరొక జాతిని ముందుకు తీసుకవచ్చేవాడు. మీరు అతని ఆదేశాలను శాషింపజేయడం కోసం మీ కొరకు ఆయా బాధ్యతలను నెరవేర్చుతూ, మీ కొరకు దేవుని వాగ్దానాలను పూర్తి చేయించి చూపించే వారి అడుగుజాడలో నడవండి. మీరు అనుసరిస్తున్న వ్యవహారంలో ఎలాంటి మార్పులు చేర్పులు చేసుకోకండి. లేనిచో అల్లాహ్ తాలా మీకు బదులుగా మరొకరిని తీసుకవచ్చును.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 ఆగష్టు 2021, ( 27 జహూర్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ కాలంను గూర్చి ప్రస్తావించ బడుతుంది. హ్రజత్ ఉమర్ రజి కాలంలో ఒక యుద్ధం జరిగింది. దానిని రయే యుద్ధం అని పిలుస్తారు. రయే ఒక ప్రముఖ నగరం. ఇది పర్వత ప్రాంతానికి చెందిన భూభాగం. ఈ నగరం నేషపూర్ నుండి 480 మైళ్ళ దూరంలో ఉన్నది. అదే విధముగా కజ్వీన్ నుండి 51 మైళ్ళ దూరంలో ఉన్నది. రయే నగరంలో ఉండేవారిని రాజి అంటారు. ప్రముఖ ఖుర్‌ఆన్ విశ్లేషకులు హ్రజత్ ఇమాం ఫఖ్రురొద్దీన్ రాజి గారు ఈ రయే నగరానికి చెందినవారే. రయే పాలకుడు సియాహొూష్ బిన్ మెహ్‌రాన్ బిన్ భరామ్ షోబీయిన్. ఇతడు దంబావంద్, తబ్రస్తాన్, ఖుమ్స్, జర్జాన్ ప్రాంతీయులను తన సహాయం కోసం ఆహ్వానించాడు. వారితో ఇలా అన్నాడు ముసల్మానులు రయేపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నారు. మీరు వారిని ఎదురించుటకు నా వద్ద ఏకం కండి. లేనిచో మీరు ఒంటరి ఒంటరిగా వారిని ఎన్నడు ఎదురించలేరు. కావున ఆయా ప్రాంతాల సహాయక సైన్యం కూడ రయే నగరంలో ఏకం కావడం మొదలైనది. ముసల్మానులు రయే నగరానికి చేరుకొను దారిలో ఉండగానే ఒక ఈరాని నాయకుడు అబుల్ ఫుర్ఖాన్ జైన్బి సంధికుదుర్చు కొనుటకు ముసల్మానులను కలిసినాడు. బహుశా అతనికి రయే పాలకుడికి మధ్య వైశమ్యాలు ఉండవచ్చును. ఈ సైన్యం రయే నగరానికి చేరుకొని చూడగా ముస్లిం సైన్యం కంటే శత్రు సైన్యం ఊహించని రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తెలిసింది. ఆ పరిస్థితిని గమనించిన జైన్బి నయీంతో ఇలా అన్నారు. మీరు కొంత మంది ఆశ్వదళ సైనికులను నాతో పంపించండి. మేము రహస్య మార్గం ద్వార కోటలోకి వెళ్ళుతాము. మీరు బయటి నుండి దాడి చేయండి. ఫలితముగా ఈ నగరమును సులువుగా జయించవచ్చును అని తెలిపారు. ఈ ఆలోచన మేరకు రాత్రి వేళ నయీం బిన్ ముఖ్రాన్ తన సోదరుడి కుమారుడైన ముంజిర్ బిన్ అమర్ నాయకత్వంలో కొంత మంది అశ్వదళ సైన్యాన్ని జైన్బి తో పంపించారు. ఉదయం వేళ నయీం నగరపు బయటి నుండి దాడి చేశారు. యుద్ధం ప్రారంభమైనది. శత్రువులు ఎంతో నిలకడతో ఇస్లామీయ సైన్యాన్ని ఎదుర్కొనసాగారు. కాని ఒక్కసారి జైన్బితో నగరంలోకి ప్రవేశించిన ఇస్లామీయ సైన్యం వెనక నుండి నినాదాలు చేయడం ప్రారంభించ గానే వారు ధైర్యాన్ని కోల్పోయారు. అలా నగరం జయించబడింది. నగర వాసులకు వ్రాతపూర్వకముగా అభయమును కల్పించడం జరిగింది. అభయమును కల్పించిన పదాలు ఈ విధముగా ఉన్నాయి. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. నయీం బిన్ ముఖ్రాన్ జైన్బికి ఇచ్చునట్టి అభయమేమనగా, రయే నగరవాసులకు, నగర చుట్టు ప్రక్కల ఉన్న వారికి అభయమును కల్పించడం జరుగుతుంది. అందుకు నిబంధన ఏమిటనగా, ప్రతి యువకుడు సంవత్సరానికి తమ స్థోమతను అనుసరించి జిజియాను చెల్లించవలెను. మంచితనంతో వ్యవహరించవలెను. మార్గంను చూపవలెను. మోసం, ద్రోహం వంటివి చేయకూడదు. ఒక రోజు రాత్రింభవళ్ళు ముసల్మానులకు ఆతిథ్యంను అందించవలెను. ముసల్మానులను గౌరవించాలి. ముసల్మానులను దూషించినవారు శిక్షించబడుతారు. ముసల్మానులపై దాడి చేసినవారికి మరణ శిక్ష విధించబడును. మొత్తానికి ఈ వ్రాత పూర్వక అభయాన్ని కల్పించడం జరిగింది. సాక్షులు సంతకాలు చేశారు. (తారీఖే ఇస్లాం, హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు, ముకర్రం సయ్యద్ మీర్ అహ్మద్ నాసిర్ పుట 170-172) (తారీఖే తబ్రీ, సంపుటి 2,పుట 537, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 511, సంపుటి 3, పుట 132, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మరల ఖుమైస్ మరియు జర్జాన్ యుద్ధములు. ఇవి హిజ్రి 22వ సంవత్సంలో జరిగాయి. రయే నగర విజయవార్తను రాయబారి హ్రజత్ ఉమర్ రజికు అందించినాడు. అందుకు వారు రజి నయీం బిన్ ముఖ్రాన్‌కు ఒక లేఖ వ్రాసారు. దాని సారాంశమేమనగా, మీ సోదరుడైన సువైద్ బిన్ ముఖ్రాన్‌ను ఖుమైస్‌ను జయించుటకు పంపించగలవు. ఈ నగరం రయే మరియు నిషాపూర్‌ల మధ్యలో ఉన్నటు వంటి తబ్రస్తాన్ ప్రాంతపు పర్వత భూభాగానికి చివరిలో ఉన్నటు వంటి నగరం. ఖుమైస్ నగర వాసులు ఎలాంటి ఎదురు దాడి చేయకుండానే లొంగిపోయారు. సువైద్ వారి కోసం అభయము మరియు సంధి పత్రమును వ్రాసిఇచ్చారు. ఆ తరువాత తబ్రస్తాన్ మరియు ఖరసాన్‌ల మధ్యలో ఉన్నటు వంటి ఒక పెద్ద నగరం జర్జాన్ నగరం. కావున

జర్జాన్ తో పాటు తబ్రస్తాన్ నగర వాసులు కూడ సువైద్ వైపు ప్రజలను పంపించి జిజియా నిబంధన మేరకు సంధిని కుదుర్చుకున్నారు. ఫలితముగా సువైద్ చుట్టు ప్రక్కల ఉన్న నగరవాసులందరికి వ్రాత పూర్వకముగా అభయము మరియు శాంతి ఒప్పందమును వ్రాసి ఇచ్చారు.(సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి. సేలాబి, పుట 432, దారుల్ మఅరుఫ బెహ్రూత్ 2007).

ఎలాంటి మతపరమైన చర్చలు జరుగలేదు. సంధి కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చినవారితో సంధిని కుదుర్చుకోవడం జరిగింది. ఆ తరువాత ఆజర్ బాయిజాన్ విజయం.ఈ యుద్ధం కూడ హిజ్రి 22వ సంవత్సరంలో జరిగింది. ఆజర్ బాయిజాన్ యుద్ధం కొరకు పతాకమును హజ్రత్ ఉమర్ రజి ఉత్బా బిన్ ఫరీద్ మరియు బకీర్ బిన్ అబ్దుల్లాహ్‌కు అప్పగించారు. ఈ విషయం ఇంతకు ముందే ప్రస్తావించబడింది. ఇరువురు వేరు వేరు మార్గాల ద్వారా దాడులు చేయండి అని హజ్రత్ ఉమర్ రజి ముందుగానే ఆదేశించారు. బకీర్ బిన్ అబ్దుల్లాహ్ సైన్యాన్ని తీసుకొని ముందుకు కదలగా, జర్మిజాన్‌కు చేరుకోగానే రుస్తుం సోదరుడు అస్ఫంద్ యాజ్ బిన్ ఫరఖ్జాద్ ఇస్లామీయ సైన్యాన్ని ఎదురించుటకు వచ్చాడు. వాస్తవానికి ఇతడు గతంలో వజ్‌రోజు యుద్ధంలో ఓటమి పాలై పారిపోయాడు. ఈ బకీర్ మొదటిసారిగా ఆజర్ బాయిజాన్‌పై యుద్ధం చేస్తున్నాడు. యుద్ధం జరిగింది. శత్రువులు ఓడిపోయారు. అస్ఫంద్ యాజ్ బంధించబడ్డాడు. ఇస్లామీయ సైన్యాధ్యక్షుడైన బకీర్‌ను అస్ఫంద్ యాజ్ ఇలా ప్రశ్నించాడు. మీరు యుద్ధాన్ని ఇష్టపడుతారా? లేకా సంధిని ఇష్టపడుతారా?. అందుకు బకీర్ సంధిని ఇష్టపడుతాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు అస్ఫంద్ యాజ్ అతడు బంధించబడ్డాడు. కావున ఇలా విన్నవించుకున్నాడు. నన్ను మీరు మీ వద్ద బంధీగానే ఉంచుకోండి. నేను ఈ రాజ్య ప్రజలకు ప్రతినిధిగా మీతో ఒప్పందం కుదుర్చుకోనంత వరకు మీరు నన్ను వదిలి పెట్టకండి. ఎందుకనగా ఈ ప్రజలు త్వరగా సంధి చేసుకోరు. యుద్ధం చేస్తూనే ఉంటారు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి కొండలపైకి ఎక్కి లేదా, కోటలోపల సురక్షితముగా ఉంటూ యుద్ధం చేస్తుంటారు. అతని విన్నపం మేరకు బకీర్ అస్ఫంద్ యాజ్‌ను తన వద్దనే ఉంచుకున్నాడు. నెమ్మది నెమ్మదిగా ఆ రాజ్యమంతయు ముసల్మానుల ఆధిపత్యంలోకి రాసాగింది. ఉత్బా బిన్ ఫర్ఖంద్ రెండవ వైపు నుండి దాడి చేయడం ప్రారంభించాడు. అస్ఫంద్ యాజ్ సోదరుడై బహ్‌రాన్ మార్గ మధ్యలో ఎదురై యుద్ధం చేశాడు. కాని ఓటమిని చవి చూసి పారిపోయాడు. అస్ఫంద్ యాజ్ ఈ విషయాన్ని విన్న తరువాత ఇలా అన్నాడు. ఇక యుద్ధపు మంటలు చల్లబడినాయి. ఇప్పుడు సంధి చేసుకొను సమయం ఆసన్నమైనది. అలా అతడు సంధి చేసుకున్నాడు. అప్పుడు అజర్ బాయిజాన్ ప్రజలు కూడ వారికి సహకరించారు. ఈ సంధిని వ్రాసుకోవడం జరిగింది. ఒప్పంద పదాలు ఈ విధముగా గలవు: బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం తో ప్రారంభించబడుతుంది. ఈ ఒప్పంద పత్రమును అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రతినిధి అయినా ఉత్బా బిన్ ఫర్ఖద్ ఆజర్ బాయిజాన్ ప్రజలకు వ్రాసిఇస్తున్నారు. ఆజర్ బాయిజాన్ మైదాన ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు, సరిహద్దులు, చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజలందరికి, అన్ని మతాలకు చెందిన వారికి ఈ ఒప్పంద పత్రమును ద్వారా అభయమును ఇవ్వడం జరుగుతుంది. ఈ అభయము వారి ప్రాణాలకు, వారి ధనముకు, వారి మతాలకు, వారి ధర్మశాస్త్రములకు వర్తించును. వారు తమ తమ స్థోమతను, ఆధాయమును చూసుకొని జిజియా చెల్లించవలెనని షరతుతో వర్తించును. ఈ జిజియా పిల్లలకు, మహిళలకు, దీర్ఘకాలిక రోగులకు, నిరుపేదలకు, ధనములేని ఆరాధకులకు వర్తించదు. ఈ మినహాయింపు ఈ ప్రాంత ప్రజలకు, ఈ ప్రాంతానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజలకు, రాబోవు రోజులలో ఈ ప్రాంతంలో నివాసం ఉండటానికి వచ్చే ప్రజలకు వర్తించును. వారి బాధ్యత ఇస్లామీయ సైన్యానికి ఒక రోజు రాత్రింభవళ్ళు భోజన ఏర్పాట్లు చేయాలి. వారికి మార్గంను చూపాలి. ఒకవేళ ఎవరినైన సైన్యంలో తీసుకున్నచో వారి జిజియాను రద్దు చేయబడుతుంది. ఈ ప్రాంతంలో నివాసం ఉండే వారికి ఈ నిబంధనలు వర్తించును. ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారికి వారు ఆయా ప్రాంతాలకు చేరుకునే వరకు పూర్తి స్థాయిలో అభయమును కల్పించబడును. ఈ ఒప్పందమును జందీబ్ లిఖించారు. ఈ ఒప్పందానికి సాక్షులుగా బకీర్ బిన్ అబ్దుల్లాహ్ మరియు సమాక్ బిన్ ఖర్షాలు సంతకాలు చేశారు. (తారీఖే ఇస్లాం, హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు, ముకర్రం సయ్యద్ మీర్ అహ్మద్ నాసిర్ పుట 176-179) (తారీఖే తబ్రీ, సంపుటి 2,పుట 539-540, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

ఆర్మీనియా ఒప్పందమును గూర్చి ఈ విధముగా లిఖించబడింది. ఆజిర్ బాయిజాన్ విజయం తరువాత బకీర్ బిన్ అబ్దుల్లాహ్ ఆర్మీనియా వైపు ముందుకు వెళ్ళారు. వారికి సహాయం అందించడం కోసం హజ్రత్ ఉమర్ రజి ఒక సైన్యాన్ని సురాఖా బిన్ మాలిక్ బిన్ అమ్రూ నాయకత్వంలో పంపారు. ఈ యుద్ధానికి సైన్యాధ్యక్షుడిగా కూడ సురాఖాబిన్ మాలిక్‌యే కొనసాగించారు. ఆపై ప్రతి శాఖకు చెందిన మొదటి క్రమ సైన్యపు సేనాధిపతి బాధ్యతలను అబ్దుర్రహ్మాన్ బిన్ రబీఅకు అప్పగించారు. కుడివైపు సైన్యానికి సేనాధిపతిగా హుజైఫా బిన్ ఉసయ్యద్ ఘఫ్ఫారి కొనసాగారు. ఆపై వారికి ఈ విధముగా ఆదేశించడం జరిగింది. ఈ సైన్యము ఆర్మీనియాలో ఉన్నటు వంటి ఇస్లామీయ సైన్యాన్ని చేరుకున్నప్పుడు ఎడమ వైపు సైన్యానికి బకీర్ బిన్ అబ్దుల్లాహ్ నాయకత్వం వహించును. మొత్తానికి ఈ సైన్యం ఆర్మీనియా వైపు బయలుదేరింది. మొదటి పటాలమునకు సేనాధిపతి అయినా అబ్దుర్రహ్మాన్ బిన్ రబీఅ చాలా వేగంగా ప్రాయాణంను కొనసాగిస్తూ, మధ్య మధ్యలో బస చేస్తూ బకీర్ బిన్ అబ్దుల్లాహ్ సైన్యానికంటే ముందుకు వెళ్ళి ఆర్మీనియా పాలకుడు నివాసం ఉంటున్న అబ్రాజ్ నగర కోట ద్వారానికి సమీపంలో గుడారాలు వేశారు. ఆర్మీనియా పాలకుడు ఈరాన్‌కు చెందిన వ్యక్తి కావడం వలన అతడు అబ్దుర్రహ్మాన్ బిన్ రబీఅకు లేఖ వ్రాసి అభయమును పొందినాడు. ఆపై స్వయముగా అబ్దుర్రహ్మాన్ సన్నిధికి చేరుకున్నాడు. అతడు ఈరానీయుడు కావున అతనికి ఆర్మీనియా ప్రజలంటే ఇష్టం లేకుండెను. కావున అతడు అబ్దుర్రహ్మాన్ ను కలసి అభయంను పొందడడమే గాకుండా తాను సైనిక సేవలందిస్తానని, కావున జిజియాను మాఫి చేయాలని విన్నవించుకున్నాడు. ఇక్కడ మరోక విధమైన ఒప్పందం జరుగుతున్నది. స్వయముగా వచ్చాడు, అభయమును వ్రాయించుకున్నాడు, సైనిక పరమైన సహాయం అందిస్తానని జిజియాను రద్దు చేయించుకున్నాడు. సురాఖా కూడ ఈ షరతులను అంగీకరించారు. ఫలితముగా ఎలాంటి యుద్ధం లేకుండానే ఆర్మీనియాను జయించడం జరిగింది. ఇలాంటి ఒప్పందంను గూర్చి హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి వ్రాసి పంపగా వారు ఈ ఒప్పందాన్ని ఆమోదించడమే గాకుండా ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. హజ్రత్ సురాఖ రజి వ్రాతపూర్వకముగా ఇచ్చిన అభయ పత్రమేమనగా, బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి గవర్నర్‌గా సురాఖా బిన్ అమర్ అబ్రాజ్, ఆర్మీనియా, అర్మన్ నగర ప్రజలకు వ్రాత పూర్వకముగా తెల్పునదేమనగా, వారికి అభయము ఇవ్వడం జరుగుతుంది. వారి ప్రాణాలకు, వారి సంపదలకు, వారి మతాలకు ఎలాంటి హాని కల్గించబడదు. ఇతరులు దాడులు చేస్తున్నప్పుడు ఈ నగర వాసులు సైనికుల వలే పని చేయుదురు. పాలకుడి ఆదేశానుసారం ప్రతి పనిలో సహాయం అందించెదరు. సైన్యంలో పనిచేయువారిపై జిజియా విధించబడదు. కాని ఎవరైతే సైన్యంలో చేరకుండా ఉంటారో వారు మాత్రం తప్పకుండా ఆజిర్ బాయిజాన్ ప్రజల వలే జిజియాను చెల్లిస్తూ మార్గాలను చూపుతూ ఉండాలి. ఒక్కరోజు పూర్తిగా ఇస్లామీయ సైన్యానికి భోజన ఏర్పాట్లు చేయాలి. ఒకవేళ వారిని సైన్యంలో చేర్చుకున్నచో వారి నుండి జిజియాను తీసుకోబడదు. సైన్యంలో చేరని వారి నుండే జిజియా సేకరించబడును. ఈ ఒప్పందానికి కూడ సాక్షులు ఉన్నారు. వారు అబ్దుర్రహ్మాన్ బిన్ రబీఅ, బకీర్ బిన్ అబ్దుల్లాహ్. ఈ ఒప్పందాన్ని మర్జి బిన్ ముఖ్రాన్ లిఖించగా స్వయముగా వారు కూడ సాక్షిగానే ఉన్నారు.

ఆ తరువాత సురాఖా ఆర్మీనియా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి పర్వత ప్రాంతాలకు సైన్యాన్ని పంపించడం ప్రారంభించారు. కావున బకీర్ బిన్ అబ్దుల్లాహ్, హబీబ్ మిన్ ముసల్మా, హుజైఫా బిన్ హుస్సైయ్యద్, సల్మాన్ బిన్ రబియా నయకత్వంలో సైన్యాలు వెళ్ళాయి. బకీర్ బిన్ అబ్దుల్లాహ్ ను మూకాన్

వైపు పంపించడం జరిగింది. హబీబ్‌కు సఫ్లిస్ వైపు హుజైఫా బిన్ ఉసయ్యద్‌ను లఅన్ పర్వతాల వైపు పంపించడం జరిగింది. సురాఖా పంపించిన సైన్యాలలో అందరి కంటే ఎక్కువ విజయం బకీర్ బిన్ అబ్దుల్లాహ్‌కు లభించింది. వారిని మోకాన్ వైపు పంపించడం జరిగింది. వారు మోకాన్ ప్రజలకు శాంతి ఒప్పందపు అభయాన్ని వ్రాత పూర్వకముగా ఇచ్చారు. ఆ వ్రాత ఈ విధముగా ప్రారంభించారు: బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీంతో ప్రారంభించ బడుతుంది. ఈ వ్రాత పూర్వక అభయమును బకీర్ బిన్ అబ్దుల్లాహ్ ఖబాఅ పర్వతాలలో ఉన్నటు వంటి మోకాన్ ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. వారికి వారి ప్రాణాలపై, వారి సంపదపై, వారి ధర్మముపై, వారి ధర్మశాస్త్రములపై అభయమును అవ్వబడుతుంది. ఇందుకు నిబంధనగా వారు జిజియాను చెల్లించవలెను. ప్రతి యువకుడు ఒక దీనార్‌ను లేదా దానికి సరిపడు ఇతరాత్రములను చెల్లించవలెను. ఒప్పందాలు జరుగుతున్న ప్రతి చోట వారి వారి ధర్మములకు స్వతంత్రమును కల్పించడం జరిగింది. ధర్మశాస్త్రమునకు స్వతంత్రమును కల్పించడమైనది. ఇస్లాం ధర్మమము ఖడ్గము ద్వారా వ్యాపించినది అని ఆరోపణలు చేయువారికి ఇక్కడ సమాధానం గలదు. మీరు ఇస్లాంను స్వీకరించండి అని ఎవరిని కూడ బలవంతం చేయలేదు. కేవలం మంచిగా వ్యవహరించండి అని, మార్గములను చూపండి అని, ఒక పగలు మరియు ఒక రాత్రి ఆతిథ్యంను ఏర్పాటు చేయండి అని ఆదేశించారు. వారు ఈ ఒప్పందముకు అనుగుణముగా నడుచుకున్నన్ని రోజులు, మంచిగా వ్యవహరించినన్ని రోజులు, మాకు విధేయులుగా ఉన్నన్ని రోజులు వారికి అభయం ఇవ్వబడును అని తెల్పడమైనది. అల్లాహు ముస్తఆన్ అనగా అల్లాహ్‌యే సహాయకుడు. కాని ఒకవేళ వారు తమ వాగ్దానాలకు వ్యతిరేకముగా నడుచుకున్నచో, ఏదైన మోసానికి పాల్పడినచో, వారికి అభయం ఇవ్వడం జరుగదు. ఒకవేళ మోసం చేయువారిని ప్రభుత్వానికి అప్పగించినచో కూడ వారికి అభయంను కల్పించబడును. లేనిచో వారు కూడ మోసపూరితులుగానే పరిగణించబడుతారు. ఇందుకు కూడ 4, 5 గురు సాక్షులు సాక్ష్యముగా సంతకాలు చేశారు. (తారీఖే ఇస్లాం, హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు, ముకర్రం సయ్యద్ మీర్ అహ్మద్ నాసిర్ పుట 180-184)

ఆ తరువాత ఖురసాన్ విజయం. ఇది కూడ హిజ్రి 22వ సంవత్సరంలోనే జయించబడింది. దీని వివరణ ఈ విధముగా గలదు. జలూాల యుద్ధం తరువాత ఈరాన్ చక్రవర్తి యజ్‌దజర్ రయే నగరానికి చేరుకోగా, అక్కడి పాలకుడు ఆబాన్ జాజ్‌వియా యజ్‌దజ్‌ర్‌పై దాడి చేశాడు. యజ్‌దజ్‌ర్ సంతకంపై తనకు అనుకూలముగా దస్తావేజ్‌లు తయారు చేయించుకున్నాడు. ఆ తరువాత ఆ సంతక ఒంగరపు ముద్రను తిరిగి యజ్‌దజ్‌ర్‌కు ఇచ్చివేశాడు. ఆ తరువాత అతడు హజ్రత్ సఅద్ రజి వద్దకు చేరుకొని వ్రాతపూర్వకముగా తయారు చేసుకున్న వాటినన్నింటిని వారికి అప్పగించాడు. అనగా తన పేరుమీద తయారు చేసుకున్న దస్తావేజ్‌లను వారికి అప్పగించారు. యజ్‌దజ్‌ర్ రాయే నుండి అస్ఫాన్ వైపు పారిపోయాడు. ఆబాన్‌కు యజ్‌దజ్‌ర్ అస్ఫాన్‌లో తల దాచుకోవడం ఇష్టం లేదు. ఫలితముగా యజ్‌దజ్‌ర్ అక్కడి నుండి కర్మాన్ వైపు పారిపోయాడు. అగ్నిని పూజించేవాడు కావున ఆ పూజకు చెందిన అగ్ని తన వెంటనే తీసుకవెళ్ళాడు. ఇతడు ఆ పవిత్ర అగ్నిని వెంట తీసుకొని వెళ్ళుచున్నాడు. దానిని వారు పవిత్రమైన అగ్నిగా భావించుకోసాగారు. ఆ తరువాత యజ్‌దజ్‌ర్ అక్కడి నుండి ఖరాసాన్‌కు పారిపోయాడు. అలా చివరికి మరూకు చేరుకొని తలదాచుకున్నాడు. పవిత్రమైన అగ్నికోసం అగ్ని హెూత్రంను అక్కడ ఏర్పాటు చేశాడు. ఇందుకోసం ఆ ప్రాంతంలో ఒక హెూమంను కూడ నిర్మింపజేశాడు. ఆ తరువాత మరూ నుండి 6 మైళ్ళ దూరంలో ఒక తోటను నాటించాడు. మరూ ప్రాంతంలో అతడు ఎంతో ప్రశాంతతో నివసించసాగాడు. ముసల్మానులు జయించబడని అరబేతర ప్రాంతాల వారందరితో ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారంను కొనసాగించాడు. అలా పరస్పరం పరిచయాలను, సాన్నిహిత్యాన్ని పెంచుకోసాగాడు. ఫలితముగా వారందరు అతని విధేయులుగా మారిపోయారు. ఆ తరువాత ముస్లింలు జయించిన ఫారిస్ మరియు హరమజాన్ ప్రజలను కూడ ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టసాగాడు. ఫలితముగా వారందరు ముసల్మానులతో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేసుకుంటూ ద్రోహానికి పాల్పడ్డారు. వీరిని చూసి జబాల్ మరియు ఫిరోజాన్ ప్రాంతాల వారు కూడ ఒప్పందాలకు భిన్నముగా నడుచుకోవడం ప్రారంభించారు. ఇరాక్‌లోని ఒక ప్రముఖ ప్రాంతం పేరు జబాల్. ఈ ప్రాంతం అస్ఫాన్ నుండి ప్రారంభమై, జన్‌జబాన్, ఖజ్‌వైన్, హమ్‌జాన్, రాయే వంటి నగరాలతో కూడి ఉన్నది. ఫిరోజాన్ కూడ అస్ఫాన్ నగరానికి చెందిన ఒక నగరం పేరు. మొత్తానికి ఈ కారణాల వలన అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈరాన్‌కు చెందిన ఇతర నగరాలను జయించడం కోసం, వాటిని ఆధీనపర్చుకోవడం కోసం అనుమతినిచ్చారు. ఈ క్రమంలోనే కూఫా మరియు బస్రాకు చెందిన సైనికులు ఈరాన్ వైపు బయలుదేరారు. వారు ఈరానీయుల ప్రాంతాలకు చేరుకోని భీకర యుద్ధాలను చేశారు. అహనఫ్ బిన్ ఖైస్ ఫర్కాసాన్ వైపు బయలుదేరారు. మార్గ మధ్యలో ఉన్నటు వంటి మెహ్‌ర్‌జాన్, ఖజఖ్ నగరాలనుకూడ వారు జయించారు. మెహ్‌ర్‌జాన్ మరియు ఖజఖ్ నగరాలు హల్వాన్ నుండి హమ్‌జాన్ వరకు ఉన్నటు వంటి విశాలమైన పర్వత ప్రాంతాలు. ఈ ప్రాంతంలో ఎన్నో నగరాలు మరియు పట్టణాలు ఉన్నాయి. ఆ తరువాత వారు ఇంకా ముందుకు వెళ్ళుచూ అస్ఫాన్ వైపు బయలుదేరినారు. ఆ సమయంలో కూఫా వారు జే ప్రాంతాన్ని ముట్టడి చేశారు. ఈ జే కూడ అస్ఫాన్ నగరానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అతి పురాతనమైన నగరం. కాని నేడు మాత్రం ఈ నగరం పూర్తిగా వెలవెలబోతుంది. అన్యభాషలలో ఆ నగరాన్ని ఆబ్‌షా రస్తాన్ అని పిలుస్తారు. ఈ కారణం చేతనే వారు తబ్సాన్ మార్గం ద్వారా ఖరసాన్‌కు చేరుకున్నారు. ఆపై హర్రాత్ అనే ప్రాంతాన్ని యుద్ధం ద్వారా జయించారు. తబ్సాన్ కూడ మరొక సమీప నగరము. ఈ నగరము నేషాపూర్ మరియు అస్ఫాన్‌ల మధ్యలో ఉన్నది. ఫారసీయులు ఈ నగరాన్ని ఏకవచనంగా తబస్ అని పిలుస్తుంటారు. ఈ హర్రాస్ కూడ ఖర్రాస్ రాజ్యంలోని ఒక ప్రముఖ మరియు ప్రాచీన నగరము. వారు ఆ నగరానికి సహార్ బిన్ ఫలాహ్ అబ్దిని తమ ప్రతినిధిగా నియమించారు. అక్కడి నుండి ముందుకు వెళ్ళుచూ మరూ షాఅ జహాం వైపు వెళ్ళారు. మరూ షాఅ జహాం కూడ ఖరాసాన్ రాజ్యపు మరియు నగరాలలో ప్రముఖ నగరము. ఈ నగరము నేషాపూర్ నుండి 210 మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ మార్గ మధ్యలో మరెవరితో కూడ యుద్ధం జరుగలేదు. ఇందుకోసమే నేషాపూర్ వైపు ముత్రఫ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ షఖీర్‌ను పంపించారు. అదే విధముగా సర్ ఖస్ వైపు హారిస్ బిన్ హస్సాన్‌ను పంపించారు. సర్‌ఖస్ కూడ ఖరాసాన్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నగరమే. ఇది కూడ పురాతన మరియు ప్రముఖ నగరమే. ఈ నగరము నేషాపూర్ మరియు మరూ రాజ్యాల మధ్యలో ఉన్నది. మొత్తానికి అహ్‌నఫ్ బిన్ ఖైస్ మర్ద్ షా జహాం సమీపంనకు చేరుకోగానే యజ్‌దజ్‌ర్ మరూరోజ్‌కు పారిపోయాడు. అక్కడ ఉండడం ప్రారంభించాడు. మరూరోజ్ అనే పేరు ఆ నగరానికి ఎందుకు వచ్చిందనగా, నిప్పును రాజేసే చెకుముకు రాయిని మరూస్ అని అంటారు. అది నల్లగా గాని, ఎరుపు రంగులో గాని ఉండదు. నదిని ఫార్సిలో రోజ్ అని పిలుస్తుంటారు. అలా ఇది నదియొక్క తెల్లనిరాయిని పోలినది అని అర్థం. ఈ మరూ షాజహాం నుండి 5 రోజుల ప్రయాణం దూరంలో ఒక పెద్ద నది ఉన్నది. అహ్‌నఫ్ బిన్ ఖైస్ మరూ షా జహాంలో సౌనిక డేరాలు వేశారు. యజ్‌దజ్‌ర్ మరూరోజ్ చేరుకున్న తరువాత భయం వలన అనేక మంది రాజులకు సహాయం చేయమని లేఖలు వ్రాసాడు. ఈ క్రమంలోనే అతడు ఖాఖాన్ రాజును కూడ సహాయాన్ని అడిగాడు. షా సఘుద్‌ను కూడ సైనిక సహాయం చేయమని కోరినాడు. సఘుద్ ప్రాంతం అనగా నేటి సమర్‌ఖంద్ మరియు బుఖారాలు ఉన్నటు వంటి ప్రాంతాలు. అంతేగాకా అతడు చైనా రాజును కూడ సహాయం చేయమని వేడుకున్నాడు. అహ్‌నఫ్ బిన్ ఖైస్ మరూ షా జహాంలో హారిసా బిన్ నుఅమాన్ బఅలిని తమ ప్రతినిధిగా నియమించారు. ఈ సమయంలో కూఫా నుండి నాలుగురు సేనాధిపతులతో కూడిన సైన్యం అహ్‌నఫ్ బిన్ ఖైస్ వద్దకు చేరుకున్నది. సైన్యం మొత్తం మరూ షా జహాం చేరుకున్న తరువాత అహ్‌నఫ్ బిన్ ఖైస్ మరూ షా నుండి మరూ రోజ్ వైపు సైన్యాన్ని తీసుకొని వెళ్ళారు. యజ్‌దజ్‌ర్‌కు ఈ విషయం తెలియగానే అతడు బలిఖ్ వైపు పారిపోయాడు. బలీఖ్ కూడ జీహూన్ నదికి సమీపంలో ఉన్నటు వంటి ఖరాసాన్ రాజ్యం యొక్క ఒక

అందమైన నగరం. మొత్తానికి అహ్నఫ్ బిన్ ఖైస్ మరూ రోజ్‌లోనే గుడారాలను ఏర్పాటు చేశారు. ఆ తరువాత కూఫా సైన్యం స్వయముగా బలీఖ్ నగరం వైపు వెళ్ళగానే అహ్నఫ్ బిన్ ఖైస్ కూడ తమ సైన్యాన్ని వారి వెనకాల తీసుకవెళ్ళారు. మొత్తానికి బలీఖ్ నగరంలో కూఫా సైన్యం మరియు యజ్‌దజ్‌ర్ సైన్యం రెండు ఎదురెదరు పడ్డాయి. ఇరుపక్షాల మధ్య పోరాటం జరిగింది. ఫలితముగా అల్లాహ్ తాలా యజ్‌దజ్‌ర్‌కు ఓటమిని ప్రసాదించడం వలన అతడు ఈరానీయుల సైన్యాన్ని తీసుకొని నది వైపు పరుగెత్తి నదిని దాటి పారిపోయాడు. అంతలోనే అహ్నఫ్ బిన్ ఖైస్ కూడ కూఫా సైన్యంతో కలిసిపోయారు.. ఆ సమయంలో అల్లాహ్ తాలా వారి హస్తాలపై బలీఖ్‌ను జయింపజేశాడు. ఈ కారణం చేతనే బలీఖ్ కూఫా సైన్యం విజయంలో పరిగణించబడుతుంది. ఆ తరువాత పారిపోయినటు వంటి మరియు కోటలలో తలదాచుకున్న ఖరాసాన్ ప్రజలందరు మరియు నేషాపూర్ నుండి తఖారుస్తాన్ వరకు అందరు ఒప్పందాలు చేసుకున్నారు. తఖారుస్తాన్ రాజ్యంలో కూడ అనేక నగరాలు ఉన్నాయి. ఈ రాజ్యం ఖరాసాన్ రాజ్యం ప్రక్కనే ఉన్నది. తఖారుస్తాన్ రాజ్యపు అతి పెద్ద మరియు ముఖ్య నగరం తాల్కాన్ నగరం. ఆ తరువాత అహ్నఫ్ బిన్ ఖైస్ తిరిగి మరూరోజ్‌కు బయలు దేరి, అక్కడే నివాసముండసాగారు. కాని రబీఇ బిన్ ఆమిర్ అరబ్‌లోనే చాలా పేరుగాంచిన వారు. వీరిని తఖారుస్తాన్‌కు తమ ప్రతినిధిగా నియమించారు. అహ్నఫ్ బిన్ ఖైస్ ఖరాసాన్ విజయాన్ని గూర్చి హజ్రత్ ఉమర్ రజికు వ్రాతపూర్వకముగా వ్రాసి పంపించారు. ఖరాసాన్ విజయాన్ని గూర్చి తెలియగానే హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఖరాసాన్ వారి వైపు సైన్యాన్ని పంపకూడదని భావించాను. మన మరియు వారి మధ్యలో ఒక అగ్ని సముద్రం రాజేయబడాలని నేను కోరుకున్నాను. ముసల్మానులు భూములను లాక్కునేవారు, దేశాలను కొల్లగొట్టేవారని నేటి తరం వారు ఆరోపణలు చేస్తుంటారు. కాని హజ్రత్ ఉమర్ రజి సైన్యాన్ని పంపించకూడదని కోరుకునేవారు. హజ్రత్ అలీ రజి హజ్రత్‌ఉమర్ రజి గారి ఈ మాటలను విని ఇలా అన్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఇలా ఎందుకు మాట్లాడుచున్నారు?. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఎందుకనగా ఇక్కడి ప్రజలు మూడుసార్లు ఒప్పందానికి వ్యతిరేకముగా నడుచుకుంటారు. ఒప్పందాలను రద్దు చేసుకుంటారు. మూడవ సారి వారిని ఓడించవలసి ఉంటుంది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ ఈవిధముగా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజికు ఖరాసాన్ విజయంను గూర్చి తెలియగానే వారు ఇలా అన్నారు. మన మరియు ఈరానీయుల మధ్యలో అగ్ని సముద్రం ఏర్పడాలని నేను కోరుకున్నాను. ఈ మాటలు వినగానే హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. ఇది చాలా సంతోషకరమైన సందర్భము. మీ ఏ విషయంలో చింతించుచున్నారు?. విజయం లభించినది. మీరేమో ఆటంకం కల్గుతుందని ఆలోచిస్తున్నారు. హజ్రత్ ఉమర్ రజి కూడ ఆc నిజానికి ఇది సంతోష కరమైన విషయమే. కాని విచారించవలసిన విషయమేమనగా ఈ ప్రజలు మూడు సార్లు వాగ్దానం భంగం చేస్తుంటారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. అహ్నఫ్ బిన్ ఖైస్ మరూకు చెందిన రెండు నగరాలతో పాటు బలీఖ్ నగరాన్ని కూడ జయించారనే విషయాన్ని హజ్రత్ ఉమర్‌కు తెల్పినప్పుడు తెలిపారు. వారు రజి ఇలా అన్నారు. అహ్నఫ్ బిన్ ఖైస్ అన్యారాధులకు నాయకుడైనారు. ఆపై అహ్నఫ్ బిన్ ఖైస్‌కు నీవు ఆ నది కంటే ముందు ఉన్నటు వంటి నగరంలో బస చేయనంత వరకు నీవు నదిని దాటి వెళ్ళకుము అని ఆదేశించారు. ఏ ఏ ప్రత్యేకతలతో నీవు ఖరాసాన్‌కు చేరుకున్నావో ఆయా ప్రత్యేకతలను విశిష్టతలను ఇక ముందు కూడ కొనసాగించుము. అప్పుడే విజయం, సహాయ సహకారములు ఎల్లప్పుడు నీ పాదాలను ముద్దాడుతాయి. ఏది ఏమైనప్పటికి నీవు నదిని దాటాలనే కోరికను విరమించుకో, లేనిచో నష్టాన్ని చూడవలసి వస్తుంది. (తారీఖే తబ్రీ, అనువాదం సంపుటి 3, భాగం 1, పుట 183-185, దారుల్ ఇషాఅత్ కరాచి 2003) తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 546-547 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 26, 105, సంపుటి 3, పుట 451,250,37,191,252, సంపుటి 4, పుట 347, 471, 253, దారుల్ అహయా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్).

యజ్‌దజ్‌ర్ ముందుగా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి రాజ్యాలకు సహాయం కోసం లేఖలు వ్రాసాడు, కాని వారికి ఎలాంటి ప్రత్యేకమైన సహాయ సహాకరములు అందలేదు. కాని ఇప్పుడు యజ్‌దజ్‌ర్ స్వయముగా తన రాజ్యాన్ని వీడిపారిపోయి ఆయా రాజ్యాల నుండి సహాయాన్ని కోరినాడు. ఆయా రాజ్యాల సహకారంతో మరల దండయాత్ర చేసి తన రాజ్యాన్ని చేజిక్కుంచుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తుర్కిస్తాన్ రాజు ఖాఖాన్ యజ్‌దజ్‌ర్‌కు సహాయం చేయుటకు ముందుకు వచ్చాడు. బలీఖ్ వరకు తన సైన్యాన్ని తీసుకొని వచ్చాడు. ఖరాసాన్ రాజ్యపు అతి సుందరమైన నగరమే బలీఖ్ నగరం. ఇది జీహూన్ నది ప్రక్కన ఉన్నది. ఈ నగరంలో ముసల్మానులు 20 వేల మంది ఉన్నారు. అహ్నఫ్ తుర్కీ అశ్వధళానికి చెందిన మూడు సైన్యాలను హతమార్చినాడు. ఫలితముగా తుర్కీ రాజు అశుభముగా భావించి యుద్ధాన్ని వీడి వెనుదిరిగి పోయాడు. చైనా రాజు ముసల్మానుల విశిష్టతలను, వీరత్వమును గూర్చి తెలుసుకున్న తరువాత యజ్‌దజ్‌ర్‌కు ఈ విధముగా లేఖ వ్రాసాడు. మీ రాయబారి ముసల్మానులను గూర్చి తెల్పిన విశిష్టతలను చూసినచో ఒకవేళ వారు పర్వతాను డీ కొట్టిన కూడ ఆయా పర్వతాలు ఇసుక రేణువులుగా మారిపోతాయి అనే విషయం అర్థమైంది. కావున మీ రాయబారి తెల్పినట్లుగా అనగా ముసల్మానుల విశిష్టతలను గూర్చి వారు ఆయా విశిష్టతలపై నిలకడగా ఉన్నచో నేను వారితో పోరాడుటకు వచ్చినచో వారు నా రాజ్యాన్ని కూడ జయిస్తారు అనే నమ్మకం నాకు కల్గుతుంది. నేను వారిని ఏమి చేయలేను అని అర్థమవుతుంది. అందుకే నీవు వారితో ఒప్పందమును కుదుర్చుకోవడం చాలా మంచిది అని సలహా ఇచ్చాడు. కాని యజ్‌దజ్‌ర్ వివిధ రాజ్యాలలో తిరుగుతూనే ఉన్నాడు. చివరికి హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో హత్యచేయబడ్డాడు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ సేలాబి, పుట 433, 435, దారుల్ మాఅరుఫ బెహ్‌రూత్ 2007) (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 548, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012).

అహ్నఫ్ బిన్‌ఖైస్ విజయ సమాచారంను మరియు యుద్ధ సంపదను హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి పంపించారు. హజ్రత్ ఉమర్ ముసల్మానులు ఏకం చేశారు. వారిని ఉద్దేశించి ఇలా ఉపన్యసించారు. హజ్రత్ ఉమర్ రజి ఆదేశానుసారం విజయంను గూర్చిన సమాచారాన్ని అందరి ముందు చదివి వినిపించడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి తమ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. నిశ్చయముగా పవిత్రుడైనా అల్లాహ్ తన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తెలిపాడు. ఆపై తన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు అవతరింపజేసిన మార్గదర్శకాన్ని గూర్చి కూడ తెలిపాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించు వారికి త్వరగా పుణ్యఫలములు లభిస్తాయని, ఇహపరలోకాలలో ఆలస్యముగా మంచి దక్కుతుందని వాగ్దానం చేశాడు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి పవిత్ర ఖుర్ఆన్ సూక్తిని చదివి వినిపించారు. హువల్లజి అర్సల రసూలహు వ దీనిల్ హఖ్ఖి లి యుజ్‌హిరహు అల ద్దీని కుల్లిహి వలౌ కరిఅల్ ముషిరికూన్. (తౌబహ్:33) అనగా అతడే తన సందేశహరుడిని మార్గదర్శకము మరియు సత్యధర్మముతో అవతరింపజేశాడు. అన్యారాధులు ఎంతగా అయిష్టపడినను. తద్వారా అతడు అన్ని ధర్మాలపై ఆ ధర్మపు ఆధిక్యతను చాటును. సకల సంకీర్తనలన్నియు ఆ అల్లాహ్‌కే చెందును. మరల వారు ఇలా తెలిపారు. తన వాగ్దానంను పూర్తి చేసి, తన సైన్యానికి సహాయం చేసినటు వంటి అల్లాహ్‌కే సకల సంకీర్తనలు చెల్లును. వినండి! అల్లాహ్ తాలా అగ్నిని ఆరాధించే చక్రవర్తిని నాశనం చేశాడు. వారి ఐక్యతను ముక్కలు ముక్కలు చేశాడు. ఇప్పుడు వారి రాజ్యములోని ఒక చేతికి సరిపడు నేల కూడ వారి ఆధీనంలో లేదు. వారు ముసల్మానులకు ఎలాంటి నష్టాన్ని కల్గించలేరు. మరల శ్రద్ధగా వినండి! వారి భూములకు, వారి గృహాలకు, వారి సంపదకు, వారి సంతానానికి మిమ్ములను పాలకులుగా చేశాడు. మీరు ఎలా నడుచుకుంటారో చూడాలని భావిస్తున్నాడు. కావున మీరు ఈ విషయాన్ని చాలా బాగా అర్థం చేసుకోండి. మీ వలే ఎన్నో జాతులు సైనిక బలాన్ని కల్గియుండేవి. హజ్రత్ ఉమర్ రజి ముసల్మానులకు హితోపదేశం చేస్తున్నారు. చాలా శ్రద్ధగా వినండి. మీ వలే ఎన్నో జాతులు

సైనిక బలాన్ని కల్గియుండేవి. మరియు గత అనేక మతాలు, జాతులు సుదూర ప్రాంతాల వరకు జయించారు. అల్లాహ్ శాషించే వాడు.తన వాగ్దానాన్ని నెరవేర్చేవాడు. ఒక జాతి తరువాత మరొక జాతిని ముందుకు తీసుకవచ్చేవాడు. మీరు అతని ఆదేశాలను శాషింపజేయడం కోసం మీ కొరకు ఆయా బాధ్యతలను నెరవేర్చుతూ, మీ కొరకు దేవుని వాగ్దానాలను పూర్తి చేయించి చూపించే వారి అడుగుజాడలో నడవండి. మీరు అనుసరిస్తున్న వ్యవహారంలో ఎలాంటి మార్పులు చేర్పులు చేసుకోకండి. లేనిచో అల్లాహ్ తాలా మీకు బదులుగా మరొకరిని తీసుకవచ్చును. మరల ఇలా తెలిపారు. ముస్లిం సమాజం నాశనమవడానికి, పతనమవడానికి ముసల్మానులే కారణమవుతారనే భయం నాకు ఉన్నది. ముస్లిం సమాజాన్ని శత్రువులు నాశనం చేస్తారనే భయం నాకు లేదు. ముసల్మానులే ముస్లిం సమాజాన్ని నాశనం చేస్తారనే, క్షీణిపం జేస్తారనే భయం ఉన్నది. (తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 549, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012) (తారీఖ్ తబ్రీ అనువాదం సంపుటి 3, భాగం 1, పుట 190, దారుల్ ఇషాఅత్ కరాచి 2003)

నేడు మనం చూస్తూనే ఉన్నాము. ఆ భయమే నిజమవుతున్నది. ముసల్మానులే ముసల్మానుల తలలను నరుకుచున్నారు. వారిని అంతం చేస్తున్నారు. ఒకరు మరొకరిపై దాడులు చేస్తున్నారు, ఒకముస్లిం దేశం మరొక ముస్లిం దేశంపై యుద్ధం చేస్తున్నది. పేరుకు దీనిని జిహాద్ అని పిలుస్తున్నారు. కాని వాస్తవానికి ముసల్మానులు ముసల్మానులే పరస్పరం హత్య చేసుకుంటున్నారు.

అస్తఖర్ విజయం: ఫారీస్ రాజధాని అస్తఖర్ నగరం. ఈ నగరం సాసాని రాజుల పురాతన రాజధాని మరియు పవిత్ర నగరం. ఇక్కడ వారి అతి పురాతనమైన అగ్ని హెూమం ఉన్నది. దాని మంచి చెడులు స్వయముగా ఈరాని చక్రవర్తియే చూసేవాడు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ అస్తఖర్ నగరం వైపు వెళ్ళారు. ఆపై జోర్ అనే ప్రాంతంలో అస్తఖర్ సైనికులతో యుద్ధం జరిగింది. ముసల్మానులు వారితో భీకర యుద్ధం చేశారు. ఫలితముగా అల్లాహ్ తాలా ముసల్మానులకు జోర్ వారిపై విజయాన్ని చేకూర్చినాడు. అలా ముసల్మానులు అస్తఖర్ ను కూడ జయించారు. చాలా మంది శత్రువులు హత్యచేయబడ్డారు, చాలా మంది పారిపోయారు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ రజిను అవిశ్వాసులతో జిజియా చెల్లించు విధానం మరియు జిమ్మి ప్రజలుగా చెలామణి అయ్యే విధానం వైపు వారిని ఆహ్వానించారు. ఫలితముగా వారు వారితో సంప్రదింపులు జరిపారు. ఫలితముగా హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ రజి వారితో నిబంధనలను, షరతులను నిశ్చయించారు. మొత్తానికి అస్తఖర్ పాలకుడు హర్మిజ్ ఒప్పందాన్ని అంగీకరిస్తూ జిజియాను చెల్లించుటకు సుముఖతను చూపాడు. కావున ఇస్తఖర్ విజయ సమయంలో పారిపోయిన ప్రజలు మరియు తల దాచుకున్న వారందరు జిజియా చెల్లించు నిబంధన మేరకు తిరిగి ఆ రాజ్యానికి చేరుకున్నారు. ప్రశాంతంగా జీవనం కొనసాగించారు. శత్రువుల ఓటమి తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ యుద్ధ సంపదను ఏకం చేశారు. దానిలో 5వ భాగంను అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి పంపించారు. మిగిలిన సంపదను ముసల్మానులలో పంచిపెట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత ముసల్మానులను ఇతర శత్రువుల సంపదను సేకరించకూడదని అడ్డుకున్నారు. పైగా అలాంటి సంపదను తిరిగి ఇచ్చివేయమని ఆదేశించారు. శత్రువుల నుండి సేకరించిన సంపదను తిరిగి ఇచ్చివేయమని ఇస్లామీయా సైన్యాధ్యక్షుడు ఆదేశించారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ ప్రజలందరిని ఏకం చేసి, ఇలా అన్నారు. మనం దొంగతనం, మోసం చేయనంత వరు ఎల్లప్పుడు మనకే విజయం చేకూరుతుంది. అన్ని రకాల సమస్యల నుండి మనం రక్షించబడుతాము. ఒకవేళ మనం యుద్ధ సంపద విషయంలో మోసం చేసినచో మనలో ఇలాంటి చెడు అలవాట్లు పుట్టుకొచ్చును. ఈ చెడు పనులు మనలో అధికుల వినాశనానికి కారణమగును. దొంగతనం, మోసం చేసినచో అవే మనలను నాశనం చేయును. నేటి ముసల్మానులలో మనకు ఇవియే కనబడుతున్నాయి. ముసల్మానులు ముసల్మానులే దోచుకుంటున్నారు. ఎక్కడి వెళ్ళిన దోచుకోవడమే. అపనమ్మకం ఏర్పడుతుంది. ఈ చెడు అలవాట్లే వారిని ఎందుకు పనికి రాని వారిగా మార్చాయి. ప్రపంచంలో చెడ్డ పేరును ఆపాదించాయి.

హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ రజి విజయం రోజునే ఇలా అన్నారు. అల్లాహ్ తాలా ఎవరికైన ఏదైన మంచిని చేకూర్చాలని నిశ్చయించుకున్నచో అతడు వారిని అన్ని రకాల చెడుల నుండి కాపాడుతాడు. వారిలో న్యాసగుణంను, నమ్మక లక్షణాలను పుట్టిస్తుంటాడు. అందుకే మీరు కూడ న్యాసాలను కాపాడండి. ఎందుకనగా మీరు అన్నిటి కంటే ముందుగా న్యాసము అనే మీ ధర్మంను వదిలి వేయుదురు. మీలో నుండి ఈ న్యాసం అనేది కనుమరుగైనచో ప్రతి రోజు ఏదో ఒక పుణ్య గుణం మీ నుండి కనుమరుగవుతూ ఉంటుంది. న్యాసమనేది కనుమరుగైనచో సత్కార్యపు అలవాటు నెమ్మది నెమ్మదిగా దూరమవుతాయి.

హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి ఖిలాఫత్ చివరి కాలంలో మరియు హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ మొదటి సంవత్సరంలో షారూఖ్ తిరుగుబాటు చేశాడు. అతడు ఫారసీయులను మరల రెచ్చగొట్టాడు. వారిని రెచ్చగొట్టడం వలన ఫారసీయులు వాగ్దానం భంగం చేశారు. వారిని అనిచి వేయడం కోసం హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్‌ను మరల పంపించారు. వారికి సహాయంగా అబ్దుల్లాహ్ బిన్ ముఅమ్మర్ మరియు షబల్ బిన్ మఅబుద్ బజ్కి నాయకత్వంలో సహాయక సైన్యాన్ని పంపించారు. ఫారిస్ ప్రాంతంలో ఇస్లామీయ సైన్యం శత్రువులతో భీకరముగా యుద్ధం చేసింది. ఆ యుద్ధంలో షారూఖ్ మరియు వారి కుమారుడు హత్యచేయబడ్డారు. వారే గాకుండా చాలా మంది సైనికులు హత్యచేయబడ్డారు. షారూఖ్‌ను హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ సోదరుడు హకం బిన్ అబుల్ ఆస్ హత్య చేశారు. (తారీఖే తబ్రీ, అనువాదం, సంపుటి 3, భాగం 1, పుట 192-193, దారుల్ ఇషాఅత్ కరాచి 2003).

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలా బిన్ హజ్రమీ హిజ్రి 17వ సంవత్సరంలో హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో మొదటి సారిగా అస్తఖర్‌ను జయించారు. ఆ రాజ్య ప్రజలు ఒప్పందం తరువాత వాగ్దానం భంగానికి పాల్పడుతూ తిరుగుబాటు చేశారు. వారి తిరుగుబాటును అణిచి వేయడానికి హజ్రత్ ఉస్మాన్ బిన్ అబుల్ ఆస్ తన కుమారుడిని మరియు తన సోదరుడిని పంపించారు. వారు ఇరువురు ఆ తిరుగుబాటును అణిచివేసి, అస్తఖిర్ నాయకుడైన షారూఖ్‌ను హంతమొందించారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి సేలాబి, పుట 436, దారుల్ మాఅరుఫ బెహ్రూత్ 2007)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ లి ఇబ్నే అసీర్ సంపుటి 2, పుట 382-383, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006).

ఫసా మరియు దారే అబ్‌జర్ద్ విజయాలు: హజ్రత్ సారియా బిన్ జనీమ్‌ను హజ్రత్ ఉమర్ రజి ఫసా మరియు దారే అబ్‌జర్ద్ ప్రాంతాల వైపు పంపించారు. ఈ యుద్ధాలు హిజ్రి 23వ సంవత్సరంలో జరిగాయి. ఫసా ఫారిస్ యొక్క అతి పురాతనమైన నగరం. ఈ నగరం షీరాజ్ నగరం నుండి 216 మైళ్ళ దూరంలో ఉన్నది. దారే అబ్‌జద్ ఫారీస్ యొక్క విశాలమైన ప్రాంతం. ఈ ప్రాంతంలో ఫసాతో పాటు ఇతర అనేక నగరాలు ఉన్నాయి. దలాయిలే నబువ్వత్‌లో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ హజ్రత్ సారియా నాయకత్వంలో ఒక సైన్యాన్ని పంపించారు. ఒకరోజు వారు ప్రసంగించుచున్న సమయంలో ఒక్కసారిగా గట్టిగట్టిగా యా సారియా అల్ జబల్ అనగా ఓ సారియా కొండ అంచువైపు వెళ్ళుము అని పలికారు. తారీఖే తబ్రీలో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సారియా బిన్ జనీమ్‌ను ఫసా మరియు దారే అబ్‌జద్‌ల వైపు పంపించారు. వారు అక్కడికి చేరుకొని ఆయా ప్రాంతాలను ముట్టడి చేశారు. అందుకు ఆ ప్రాంత నాయకుడు తమ సహాయం కోసం సమీప రాజులకు పిలుపునిచ్చాడు. వారందరు ముసల్మానులను ఎదురించుటకు ఇసుక ప్రాంతంలో ఏకమయ్యారు. అలా వారి సంఖ్య చాలా అధికమైనప్పుడు వారందరు ముసల్మానులను నలువైపుల నుండి చుట్టి ముట్టి యుద్ధం చేయసాగారు. హజ్రత్ ఉమర్ రజి జుమా రోజు జుమా ప్రసంగాన్ని ఇస్తున్నారు. ఆ క్రమంలోనే వారు రజి యా సారియా బిన్ జనీమ్ అల్ జబల్ అల్ జబల్ అని పలికారు. అనగా ఓ సారియా! పర్వతము, పర్వతము అని అర్థం.

ముసల్మానులు యుద్ధం చేస్తున్న ప్రాంతంలోనే ఒక పర్వతము గలదు. ఒకవేళ వారు ఆ పర్వతాన్ని ఆసరాగా చేసుకొని యుద్ధం చేసినచో శత్రువులు కేవలం ఒకవైపు నుండి యుద్ధం చేయగలరు. కావున సారియా ఆ పర్వతాన్ని ఆసరాగా చేసుకొని యుద్ధం చేశారు. ఫలితముగా శత్రువులు ఓడిపోయారు. యుద్ధ సంపదను ప్రోగుచేశారు. ఆ యుద్ధ సంపదలో వజ్రవైఢుర్యాలు గల ఒక ఇనుప పెట్టే కూడ గలదు. దానిని ముసల్మానులందరు ఏకాభిప్రాయంతో హజ్రత్ ఉమర్ రజికు బహుమానంగా పంపించాలని నిర్ణయించుకున్నారు. కావున హజ్రత్ సారియా రజి ఒక రాయబారి ద్వారా విజయ శుభవార్తను మరియు ఈ ఇనుప పెట్టను హజ్రత్ ఉమర్ రజికు పంపించారు. ఆ రాయబారి మదీనా చేరుకున్న సమయంలో హజ్రత్ ఉమర్ రజి ప్రజలకు భోజనం వడ్డిస్తున్నారు. పైగా వారి చేతిలో ఒంటెలను కాపాలా కాసే ఒక చేతి కర్ర కూడ ఉన్నది. ఆ రాయబారి హజ్రత్ ఉమర్ రజితో మాట్లాడాలని విన్నవించుకోగా, హజ్రత్ ఉమర్ రజిముందుగా అతనిని భోజనం చేయమని ఆదేశించారు. అలా ఆ రాయబారి భోజనం చేసిన తరువాత చూడగా హజ్రత్ ఉమర్ రజి ఇంటికి వెళ్ళుచున్నారు. ఆ రాయబారి వెంటనే లేచి వారిని అనుసరించడం ప్రారంభించారు. హజ్రత్ ఉమర్ రజి తన వెనుకాల ఒక వ్యక్తి రావడాన్ని చూసి బహుశా అతనికి భోజనం సరిపోలేదని భావించారు. కావున వారు తమ ఇంటికి చేరుకోగానే ఆ వ్యక్తిని లోనికి రమ్మని పిలిచారు. ఆపై వంటమనిషితో రొట్టెలు, ఆలీవ్ నూనే, ఉప్పును తీసుకరమ్మని చెప్పారు. ఆపై ఆ వ్యక్తిని భుజించమని ఆదేశించారు. ఆ వ్యక్తి మరల భోజనం చేసిన తరువాత ఇలా అన్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! నేను సారియా పంపిన రాయబారిని. అందుకు వారు రజి స్వాగతం, సుస్వాగతం అని పలికారు. ఆ తరువాత ఆ రాయబారి ప్రక్కకు వచ్చి తమ మోకాళ్ళు, అతని మోకాళ్ళకు తగులునట్లుగా కూర్చున్నారు. ఆపై వారు రజి అతనిని ముసల్మానుల గూర్చి మరియు సారియాను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి అందుకు సమాధానం ఇచ్చాడు. ఆపై ఆ వ్యక్తి ఇనుప పెట్టెను గూర్చి వివరించాడు. దానిని చూసిన హజ్రత్ ఉమర్ రజి లేదు లేదు. ఇందులో ఎలాంటి గౌరవ మర్యాదలు లేవు. దీనిని ముందుగా సైనికుల వద్దకు తీసుకవెళ్ళి వారితో పంచిపెట్టండి అని గట్టిగా సమాధానం ఇచ్చారు. నాకోసం పంపిన ఈ వజ్ర వైఢుర్యాలను సైనికులకు పంచిపెట్టండి అని ఆదేశించారు. అందుకు ఆ వ్యక్తి ఓ అమీరుల్ మోమినీన్ ! నా ఒంటె ముసలిదైపోయినది. నేను బహుమానం లభిస్తుందనే ఆశతో ఇతరుల నుండి అప్పుకూడ తీసుకున్నాను. కావున మీరు నాకు ఈ మొత్తాన్ని ఇచ్చినచో నేను నా అప్పును తీర్చుకుంటాను అని విన్నవించుకున్నాడు. అతడు విన్నవించుకుంటూనే ఉన్నాడు. చివరికి హజ్రత్ ఉమర్ అతనికి నగదును గాకుండా జకాత్ క్రింద వసూలు చేసిన ఒంటెలలో నుండి ఒక ఒంటెను అతనికి ఇచ్చారు. అతని ఒంటెను తీసుకొని జకాత్ ఒంటెలలో కలిపినారు. ఆ రాయబారి నిరాశ, నిస్పృహలతో బస్రా చేరుకున్నాడు. హజ్రత్ ఉమర్ రజి ఆదేశాలనుసారం వాటిని పంచిపెట్టడం జరిగింది.

మరొక విషయం కూడ పేర్కొనబడింది. అదేమనగా, ఆ రాయబారి విజయ వార్తను తీసుకవచ్చినప్పుడు మదీనా ప్రజలు అతనితో సారియాను గూర్చి అడిగి తెలుసుకున్నారు. యుద్ధంను గూర్చి మరియు ముసల్మానులు యుద్ధం జరుగుచున్న సమయంలో ఎవరి పిలుపునైన విన్నారా? అని అడిగారు. అందుకు ఆ వ్యక్తి అవును మేము యుద్ధం జరుగుచున్నప్పుడు యా సారియా అల్ జబల్ అనే పిలుపును విన్నాము. అనగా ఓ సారియా! పర్వతపు అంచునకు వెళ్ళుము. ఆ సమయంలో మేము దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాము. కాని ఆ పిలుపు వినబడగానే మేము ఆ పర్వతపు అంచునకు వెళ్ళిపోయాము. అల్లాహ్ తాలా మాకు విజయాన్ని ప్రసాదించాడు అని సమాధానం ఇచ్చాడు.

(తారీఖే తబ్రీ అనువాదం సంపుటి 3, భాగం 1, పుట 194-196, దారుల్ ఇషాఅత్ కరాచి 2003)(తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 553-554, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012) (దలాయిల్ అన్నబువ్వత్ లిల్ బెహాఖీ సంపుటి 6, పుట 370, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002)(సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి సేలాబి పుట 436, దారుల్ మాఅరుఫతు 2007)(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 273, సంపుటి 3, పుట 434, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబ్ బెహరూత్).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను ఈ విధముగా తెల్పినారు:

హజ్రత్ ఉమర్ రజిను గూర్చిన ఒక ఘటన లిఖించబడింది. వారు రజి వారి ఖిలాఫత్ కాలంలో ఒకజుమా రోజున జుమా ప్రసంగాన్ని ఇస్తుండగా ఒక్కసారిగా వారి నోటి నుండి యా సారియా అల్ జబల్! యా సారియా అల్ జబల్! అనే పలుకులు వెలువడ్డాయి. అనగా ఓ సారియా పర్వతంపైకి ఎక్కండి, ఓ సారియా పర్వతంపైకి ఎక్కండి. ఈ పదాలు పొంతనలేనివి కావున మీరు ఈ పదాలను ఎందుకు పలికారు అని ప్రజలు వారిని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇస్లామీయ సైన్యానికి నాయకత్వం వహిస్తున్న సారియాను నాకు చూపించడం జరిగింది. వారు ఒకచోట నిలబడి యుద్ధం చేస్తున్నారు. కాని శత్రువులు వారికి తెలియకుండా వారి వెనుక నుండి దాడి చేసి ముసల్మానులను నామరూపాలు లేకుండా చేయాలని చూస్తున్నారు. అప్పుడు చుట్టు ప్రక్కల చూడగా నాకు ఒక పర్వతం కనిపించినది. దానిపైకి ఎక్కినచో శత్రువుల పన్నాగం నుండి కాపాడుకోవచ్చును. అందుకే నేను వారికి ఆ పర్వతంపైకి ఎక్కండి అనే విషయాన్ని తెలిపాను అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత చాలా రోజులు గడవక ముందే సారియా నుండి హజ్రత్ ఉమర్ రజి చెప్పినట్లుగానే జరిగిన సంఘటనను గూర్చిన ఒక సమాచారం వచ్చింది. ఆ క్రమంలో వారు ఈ విషయాన్ని కూడ వ్రాసారు. ఆ సమయంలో మాకు హజ్రత్ ఉమర్ రజి పిలుపును పోలిన ఒక పిలుపు వినబడింది. అది మమ్ములను ఆ ఆపద నుండి కాపాడింది. కావున మేము పర్వతాన్ని అధిరోహించి శత్రువుల దాడుల నుండి రక్షణను పొందాము. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. ఈ ఘటన ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ ఉమర్ రజి నాలుక ఆ సమయంలో వారి ఆధీనంలో లేకుండెను. కేవలం సర్వశక్తులకు అధికారి అయినా ఆ అల్లాహ్ ఆధీనంలో మాత్రమే ఉన్నది. అల్లాహ్‌కు దగ్గర, దూరం అనే ఏ తేడా ఉండదు. (తఖ్దీరే ఇలాహి, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 575).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

అనుచరులపై దైవవాణులు అవతరించలేదు అనే ఆరోపణలను కూడ మనం వింటూ ఉంటాము. వాస్తవానికి అవి అబద్ధము, తప్పుడు ఆరోపణలు. ఎందుకనగా హదీస్‌ల ద్వారా అనుచరులపై దైవవాణులు అవతరించినట్లు మరియు వారి ద్వారా ఎన్నో అద్భుతాలు జరిగినట్లు మనకు తెలుస్తుంది. బెహాఖీ హజ్రత్ ఇబ్నే ఉమర్‌ను ఆధారం చేసుకొని తెల్పినట్లుగా హజ్రత్ ఉమర్ రజి సారియా సైన్యం క్లిష్ట పరిస్థితులో ఉన్నట్లుగా దైవవాణి ద్వారా తెలుసుకోవడం దైవవాణి కానిచో దానిని మరి ఏమంటారు?. ఆపై యా సారియా అల్ జబల్ అల్ జబల్ అని పలుకడం. మదీనాలో కూర్చొని నోటి ద్వారా పలకడం వలన ఆ పలుకులు అద్భుత మహత్యంతో కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి సారియాకు మరియు వారి సైన్యానికి వినబడడం వంటి అద్భుతాలు కానిచో మరి వాటిని ఏమి అంటారు?. (బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 653-654, అనుబంధానికి అనుబంధం 4).

మరల కర్మాన్ విజయం. ఇది హిజ్రి 23వ సంవత్సరంలో జరిగింది. హజ్రత్ సొహైల్ బిన్ అద్ది ద్వారా కర్మాన్ జయించబడింది. మరొక కథనములో అబ్దుల్లాహ్ బిన్ బదీల్ జయించినట్లుగా కూడ గలదు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి సేలాబి, పుట 436, దారుల్ మఅరుఫతు బెహరూత్ 2007).

హజ్రత్ సొహైల్ సైన్యంలోని ప్రతి మొదటి వరుస సైన్యానికి నసీర్ బిన్ అమరూ బిజిలి నాయకత్వం వహించేవారు. వారిని ఎదురించడం కోసం కర్మాన్ ప్రజలు ఎదురు నిలిచారు. వారు తమ సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతంలో యుద్ధం ప్రారంభించారు. చివరికి అల్లాహ్ తాలా వారిని చెల్లా చెదరు చేశాడు. ముసల్మానులు వారిని అడ్డగించారు. నసీర్ వారి గొప్ప గొప్ప నాయకులు హతమార్చినారు. అదే విధముగా హజ్రత్ సొహైల్ బిన్ అద్ది గ్రామీణా ప్రాంతాల సైన్యాల ద్వారా శత్రువు సైన్యాన్ని జైరూఫ్ ప్రాంతం

వరకు దారి పొడువునా అడ్డుకున్నారు. హజ్రత్ అబ్దుల్లాహ్ కూడ నగర మార్గం గుండా అక్కడి చేరుకున్నారు. వారి ఆలోచన ప్రకారం వారికి అక్కడ చాలా ఒంటెలు, గొర్రెలు, మేకలు లభించాయి. వారు ఒంటెలకు, గొర్రెలకు, మేకలకు వెల కట్టారు. వారి ధరలు అరబ్ ఒంటెల ధరలను మించిపోయింది. అందువలన వారిలో భేదాభిప్రాయాలు వచ్చాయి. వారు ఈ భేదాభిప్రాయాలను దూరం చేసుకోవడం కోసం హజ్రత్ ఉమర్ రజికు వ్రాతపూర్వకముగా సమాచారాన్ని అందించారు. అందుకు హజ్రత్ ఉమర్ వారికి ఇలా సమాధానం పంపించారు. అరబ్‌లో ఒంటెలకు వాటి మాంసంను అంచనా వేసి ధరను నిర్ణయించడం జరుగుతుంది. కావున ఆ ఒంటెలను కూడ ఈ విధముగా చూడాలి. కాని మీరు చెప్పినట్లుగా అరబ్ ఒంటెల కంటే ఎక్కువ మాంసం ఉన్నచో వాటి మాంసంను అంచనా వేసి అందుకు అనుగుణముగా ధరను కూడ పెంచుకోవచ్చును. వారి ఆధీనంలోకి వచ్చిన జంతువులకు వాటికి అనుగుణముగా ధరను నిర్ణయించడం జరిగింది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ బిన్ వర్కా ఖజయి కర్మాన్ ను జయించారు. కర్మాన్ జయించిన తరువాత వారు తబ్‌సీన్‌కు చేరుకున్నారు. అక్కడి నుండి హజ్రత్ ఉమర్ వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. నేను తబీస్‌ను జయించాను. మీరు నాకు ఆ రెండు ప్రాంతాలను జాగీరుగా ఇవ్వండి. హజ్రత్ ఉమర్ రజి ఆ రెండు ప్రాంతాలను వారికి జాగీర్‌గా ఇవ్వాలని నిశ్చయించుకున్నారు. అప్పుడు మరొకరు ఈ రెండు ప్రాంతాలు చాలా పెద్ద పెద్ద జిల్లాలు. పైగా ఖరాసాన్ కోట గుమ్మాలు కూడ అనుకొని ఉన్నాయి అని తెలిపారు. అందుకు వారు వారికి జాగీర్‌గా ఇవ్వడాన్ని వాయిదా వేశారు. (తారీఖే తబ్రీ అనువాదం సంపుటి 3, పుట 1, పుట 196-197, దారుల్ ఇషాఅత్ కరాచి 2003)


ఫతహ్ సజిస్తాన్. ఇది కూడ హిజ్రి 23వ సంవత్సరంలో లభించినది. సజిస్తాన్ ఖురాసాన్ కంటే పెద్ద రాజ్యం. దీని హద్దులు సుదూర ప్రాంతాల వరకు వ్యాపించి ఉన్నాయి. ఈ రాజ్యం సింద్ మరియు బలీఖ్ నది మధ్యలో ఉన్నది. ఆ రాజ్య సరిహద్దులు చాలా కఠినముగా ఉన్నాయి. ప్రజలు కూడ చాలా ఎక్కువగా ఉన్నారు. ఈ సజిస్తాన్‌ను ఈరాని సిస్తాన్ అని కూడ పిలుస్తారు. లేదా ఈరాని ప్రజలను సిస్తాన్ అని కూడ పిలుస్తారు. ప్రముఖ ఈరానీ పహ్ల్వాన్ రుస్తం ఈ ప్రాంతానికి చెందినవాడే. ఈ రాజ్యం కర్మాన్ కు ఉత్తర దిశలో ఉన్నది. దాని రాజధాని జరంజ్. ప్రాచీన కాలంలో ఇది చాలా విశాలమైన రాజ్యం. హజ్రత్ ముఆవియా రజి కాలంలోకూడ చాలా పెద్ద రాజ్యంగా ఉండేది. ఇక్కడి ప్రజలు ఖాందహార్, తుర్కిస్తాన్ మరియు ఇతర జాతుల వారితో యుద్ధాలు చేసేవారు. ఆసిమ్ బిన్ అమర్ సజిస్తాన్ వైపు ప్రయాణం ప్రారంభించారు. అబ్దుల్లాహ్ బిన్ నుమైర్ కూడ సైన్యాన్ని తీసుకొని వారిని కలుసుకున్నారు. సజిస్తాన్ ప్రజలతో వారి సమీప ప్రాంతంలోనే యుద్ధం జరిగింది. ముసల్మానులు వారిని ఓడించారు. అలా సజిస్తాన్ ప్రాంతీయులు పారిపోయారు. ముసల్మానులు వారిని వెంబడించారు. జరంజ్ ప్రాంతంలో వారిని చుట్టు ముట్టారు. సాధ్యమైనంత వరకు ముసల్మానులను చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలకు పంపించారు. చివరికి సజిస్తాన్ మరియు జరంజ్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఒప్పందం చేసుకున్నారు. అలా క్రమంగా వారు ముసల్మానులతో ఒప్పందాన్ని అంగీకరింపజేసుకొని, ఒప్పంద పత్రముపై వారి అడవులు కంచెల వలే సురక్షితముగా ఉండాలి అనే ఒప్పందంతో సంతకాలు చేయించుకున్నారు. అందుకే ముసల్మానులు వారి అడవుల ముందు నుండి వెళ్ళుచున్నప్పుడు దూరంగా వెళ్ళేవారు. వాటిని నష్టమును కల్గించి ఒప్పందానికి భంగం కల్గించకూడదని భావించేవారు. ముసల్మానులు అంతగా జాగ్రతలు తీసుకునేవారు. మొత్తానికి సజిస్తాన్ ఖరాజ్‌ను చెల్లించుటకు సుముఖతను చూపారు. ఫలితముగా ముసల్మానులు వారికి రక్షణ కల్పిస్తామని బాధ్యతలు తీసుకున్నారు. (తారీఖే తబ్రీ అనువాదం, సంపుటి 3, పుట భాగం 1, పుట 197, దారుల్ ఇషాఅత్ కరాచీ, 2003).

మక్రాన్ విజయం. ఈ విజయం కూడ హిజ్రి 23వ సంవత్సరంలో లభించినది. హకం బిన్ అమర్ చేతుల మీదిగా ముక్రాన్ జయించబడింది. (కాని ప్రస్తుతం ఈ దేశాన్ని మక్రాన్ అనే పేరుతో పిలుస్తారు.) కాని తరువాత షిహాబ్ బిన్ ముఖారిఖ్, సుహైల్ బిన్ అద్ది మరియు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ కూడ తమ తమ సైన్యాలతో వారిలో కలిసిపోయారు. ముసల్మానులు ఐక్యమత్యంతో యుద్ధం చేసి సింద్ రాజును ఓడించారు. హకం బిన్ అమర్ సుహారే అబ్ది ద్వారా విజయవార్తను మరియు యుద్ధ సంపదను పంపించారు. యుద్ధ సంపదలో లభించిన ఏనుగులను గూర్చి మార్గదర్శకాలను అడిగారు. హజ్రత్ ఉమర్ రజి కు విజయ సమాచారం తెలియగానే వారు ముందుగా మక్రాన్ ప్రాంతాన్ని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్! ఆ రాజ్యపు సాధారణ నేలలు కూడ కఠినముగా గుట్టల వలే ఉంటాయి. అక్కడ నీటి కొరత చాలా అధికముగా ఉంటుంది. అక్కడి పంటలు బాగుండవు, శత్రువులు కూడ ధైర్యవంతులు. అక్కడ మంచికి ప్రతిఫలముగా చెడు చేస్తుంటారు. అక్కడ అధికులు కూడ చాలా తక్కువగానే కనిపిస్తుంటారు. కొంత మేరకు నష్టపోవడం జరిగింది. తరువాత తరం వారు ఇంకా దుష్టులు అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి అతని ఈ సమాధానాలను విని ఇలా అన్నారు. నీవు పద్యంను చెప్పినట్లుగా చెప్పుతున్నావా? లేక అక్కడి ఖచ్చితమైన పరిస్థితులను గూర్చి చెప్పుతున్నావా? అని అడిగారు. అందుకు అతడు నేను ఖచ్చితమైన సమాచారాన్ని మీకు అందిస్తున్నాను అని తెలిపారు. అందుకు వారు రజి ఇలా తెలిపారు. ఒకవేళ నీవు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తున్నచో దేవుని ప్రమాణం నా సైన్యం అక్కడి ప్రాంతంలో యుద్ధం చేయదు అని తెలిపారు. ఆపై వారు రజి హకం బిన్ అమర్ మరియు హజ్రత్ సొహైల్‌కు లిఖిత పూర్వక ఆదేశాలు జారి చేశారు. మీ ఇరుసైన్యాలలో ఎవరు కూడ మక్రాన్ ప్రాంతాన్ని దాటి ముందుకు వెళ్ళకండి. నదికి ఇటు వైపు వరకే ఉండండి. ఆపై మరల వారు రజి ఇలా తెలిపారు: ఏనుగులను ఇస్లామీయ ప్రాంతాలలోనే విక్రయించండి. ఫలితముగా వచ్చిన నగదును ముసల్మాను సైనికులకు పంచి పెట్టండి. (తారీఖే తబ్రీ, సంపుటి 3, భాగం 1, పుట 198-199, దారుల్ ఇషాఅత్ కరాచి, 2003) ( తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 555, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012).

ఈ యుద్ధంను గూర్చి వివరాలను తారీఖే తబ్రీ నుండి సేకరించడమైనది. ఈ యుద్ధమును గూర్చి అల్లామా షుబ్లి ఒక నోట్‌ను వ్రాసారు. ఫారూఖ్ సామ్రాజ్యపు చివరి హద్దులు మక్రాన్ నగరాలు అని వ్రాసి ఉన్నది. ఇది తబ్రీ ప్రకారం. కాని బిలాజరి ప్రకారం దబీల్ ప్రక్క రాజ్యం వరకు మరియు థాన వరకు సైన్యాలు చేరుకున్నాయి. ఒకవేళ ఇది సరైనదే అయినచో హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఇస్లాం యొక్క పాదము సిందూ మరియు భారత దేశంలో కూడ పడిందని అర్థమవుతుందని తెలుస్తుంది. పైగా అనుబంధంలో ఈ విధముగా గలదు. నాటి మక్రాన్ సగం భాగం నేడు బులూచిస్తాన్‌గా పిలువబడుతుంది. బిలా జర్ సిందూ రాజ్యపు దబీల్ వరకు సరిహద్దుగా ప్రకటించగా, తబ్రీ మాత్రం మక్రాన్ వరకే అని వ్రాసారు. (అల్ ఫారూఖ్, షుబ్లి, పుట 157, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలపు ప్రస్తావన ఒక ముందు కూడ కొనసాగుతుంది. ఇక ముందు కూడ ప్రస్తావించబడును.



**సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను అడిగిన ప్రత్యేకమైన ప్రశ్నలకు హుజూర్ గారు ఇచ్చినటు వంటి ఎంతో వివరణాత్మకమైన సమాధానాలు.**

ప్రశ్న: ఒకవేళ ఇమాం ఏదేని కారణముగా కూర్చొని నమాజ్ చదివించు చున్నచో ముఖ్తదీలు (అనుసరులు) ఏ విధముగా నమాజ్ చదువాలి?.

జవాబు: (పై ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చారు.) అహదీస్‌లలో ఈ అంశంను గూర్చి ఎంతో వివరణాత్మకముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శత మనకు లభిస్తుంది. ఈ క్రమంలో మనం సహి బుఖారిని చూసినచో హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ అనస్ రజిల ఉల్లేఖనములు మనకు కనిపిస్తుంటాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పెద్ద వయస్సులో ఒకసారి గుర్రంపై నుండి క్రిందపడ్డారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని నమాజ్‌ను చదివించారు. అనుచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుకాల నిలబడి నమాజ్‌ను చదవసాగారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కూర్చొని నమాజ్ చదవని సైగ చేశారు. ఆపై నమాజ్ పూర్తి గావించబడిన తరువాత అనుచరులకు ఇలా తెలిపారు. ఇమాంను అనుసరించడం కోసమే నియమించడం జరుగుతుంది. కావున ఇమాం ఏ విధముగా నమాజ్ చదివిస్తాడో అదే విధముగా మీరు కూడ నమాజ్‌ను చదవండి.

కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యమునకు గురై, పరలోకమునకు ప్రయాణించిన చివరి రోజులలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను నమాజ్‌ను చదివించమని ఆదేశించారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆరోగ్యము కుదటపడిన తరువాత స్వయముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ కోసం వెళ్ళి హజ్రత్ అబూబకర్ రజి కు ఎడమ వైపు కూర్చొని నమాజ్‌ను చదివినారు.

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించ సాగారు. ప్రజలు హజ్రత్ అబూబకర్ రజిను అనుసరించసాగారు.

వాస్తవానికి చూసినచో ప్రజలు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనే అనుసరించ సాగారు. కాని అనారోగ్య కారణము వలన హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా పలుకలేక పోయేవారు. అందువలన హజ్రత్ అబూబకర్ రజి తక్బీర్ పలకు వ్యక్తిగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పలుకును ప్రజల వరకు చేరవేయసాగారు.

ఇక్కడ కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజికు ఎడమ వైపు కూర్చోవడం కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లమే నమాజ్‌కు ఇమాంగా వ్యవహరిస్తున్నారని తెల్పుతుంది. ఎందుకనగా ఇమాం ఎల్లప్పుడు ఎడమ వైపు ఉంటాడు, అనుసరించు వారు కుడివైపు ఉంటారు. ఈ విషయంలో కూడ మనకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను తెల్పునట్టి మరొక హదీస్ కూడ మనకు లభిస్తుంది. ఒకసారి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ నమాజ్‌ను చదువుచుండగా, హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి తరువాత నమాజ్‌లో పాల్గొంటూ వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎడమ వైపు నిలబడ్డారు. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి తలను పట్టుకొని తమ కుడివైపుకు నిల్చొబెట్టినారు.

హజ్రత్ ఇమాం బుఖారి తమ ఉపాధ్యాయులైన హమీదీ గారిని గూర్చిన ఒక వాక్యమును పొందుపర్చినారు. అదేమనగా ఒకవేళ ఇమాం కూర్చొని నమాజ్ చదివిస్తున్నచో ముఖ్తదీలు (అనుకరించువారు) కూడ కూర్చొనియూ నమాజ్‌ను చదువవలెను అని ముందుగా సూచించారు. కాని తరువాత కాలంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని నమాజ్ చదివించగా అనుకరించు వారు మాత్రం నిలబడియే నమాజ్‌ను చదివినారు. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కూర్చొని నమాజ్ చదవమని ఆదేశించలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి చివరి కాలపు నడవడికనే సాంప్రదయా పరిగణలోకి అధికముగా తీసుకోవడం జరుగుతుంది కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి కాలపు నడవడికనే మనం కూడ ప్రామాణికముగా తీసుకోవాలి. అనగా ఇమాం ఏదేని కారణంగా కూర్చొని నమాజ్‌ను చదివించినచో ముఖ్తదీలు మాత్రం నిలబడి నమాజ్‌ను చదవాలి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఈ అంశంను గూర్చి ఈ విధముగా తెలిపారు: కాళ్ళ వ్రేళ్ళు చెడిపోయి పుళ్ళు పడే వ్యాధి నాకు ఉన్నందున నేను ఎక్కువసేపు నిలబడి జుమా ప్రసంగంను ఇవ్వలేను. అదే విధముగా నమాజ్‌ను కూడ ఎక్కువ సేపు నిలబడి చదివించలేను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభపు ఆదేశమును చూసినచో ఒకవేళ ఇమాం నిలబడి నమాజ్‌ను చదివించలేకున్నచో ముఖ్తదీలు కూడ కూర్చొనియే నమాజ్‌ను చదవాలి అని గలదు. కాని తరువాత అల్లాహ్ తాలా ఆదేశానుసారం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆదేశాన్ని మార్చినారు. ఆపై ఇలా అన్నారు. ఒకవేళ ఇమాం ఏదేని కారణం చేత నిలబడి నమాజ్‌ను చదివించనిచో ముఖ్తదీలు కూర్చొని నమాజ్‌ను చదవకుండా నిలబడి నమాజ్‌ను చదవాలి. కావున నేను నిలబడి నమాజ్‌ను చదివించలేను కావున నేను కూర్చొని నమాజ్‌ను చదివిస్తాను, మీరు నిలబడి నమాజ్‌ను చదవండి.

(అల్ ఫజల్ దిన పత్రిక, లాహోర్, 3 జులై 1951, పుట 3)

మొత్తానికి గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఏదేని కారణంగా ఇమాం కూర్చొని నమాజ్‌ను చదివించినచో ముఖ్తదీలు నిలబడి నమాజ్‌ను చదవాలి.

ప్రశ్న: "హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు సహి బుఖారిని విశ్లేషిస్తూ మహిళలు కూడ పురుషుల వలే మస్జిద్‌కు తప్పకుండా రావాలని పేర్కొన్నారు. కావున కూడ హుజూర్ అన్వర్ ఈ విషయంలో మహిళలకు శ్రద్ధ కల్పించినచో బాగుటుంది."

((అని) ఒక మిత్రుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సన్నిధిలో లిఖితపూర్వకమైన ప్రశ్నను వ్రాసి పంపారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ 26 నవంబర్ 2018నాటి లేఖలో ఈ విధముగా సమాధానంను వ్రాసిపంపారు. )

సమాధానం: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు తన విశ్లేషణలో అల్ అహ్జాబ్ అధ్యాయానికి చెందిన వ అఖిమన స్సలాత అనే సూక్తి ద్వారా మహిళలు కూడ మస్జిద్‌కు వచ్చి సామూహికముగా నమాజ్‌ను చదవవలెననే ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఆ అభిప్రాయం వారి వ్యక్తిగతం. వారి అభిప్రాయం ఇస్లాం యొక్క 1400ల సంవత్సరాల జీవితకాలం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు అహ్మదియ్య ఖలీఫాల విశ్లేషణలకు భిన్నముగా ఉన్నందున అది ఆమోదయోగ్యముగా కాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హులు నమాజ్‌ను స్థాపించడమనే అంశంను గూర్చి అనేక రకాల విశ్లేషణలు చేశారనుటలో ఎలాంటి సందేహాలు లేవు. వాటిలో 5 పూటల నమాజ్‌ను సల్పడం కోసం సమయానుకూలంగా మస్జిద్‌కు తప్పకుండా వచ్చి సామూహికముగా నమాజ్ చేయాలని చూచించడం కూడ ఒకటి. అని ఈ విశ్లేషణ కేవలం పురుషుల కొరకు మాత్రమే. మహిళలు నమాజ్ స్థాపించడం అనగా తమ తమ ఇళ్ళలో సమయం ప్రకారం 5 పూటల

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

నమాజ్‌లను వాటి నిబంధలను పాటిస్తూ చదవవలెను. కాని ఏ మహిళ అయినా ఒకవేళ మస్జిద్‌కు వచ్చి నమాజ్ చదవదలచినచో వారిని ఇస్లాం అడ్డుకొమ్మని చెప్పలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ మహిళలు మస్జిద్‌కు వచ్చి నమాజ్‌ను చదివేవారు. కాని వారు తమ తమ గృహాలలోనే ఆయా నమాజ్‌లను చదవడంనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి విషయంలో అధికముగా ఇష్టపడేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఒక కథనమును ఈ విధముగా తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:

స్వలాతుల్ మర్‌అతి ఫి బైతిహా అఫ్‌జలు మిన్ స్వలాతిహా ఫి హుజ్‌రతిహా వ స్వలాతుహా ఫి మఖ్‌ద ఇహా అఫ్‌జలు మిన్ స్వలాతిహా ఫి బైతిహా

(సునన్ అబూ దావూద్, కితాబుస్వలాత్).

అనగా మహిళల నమాజ్ వారి ఇళ్ళలో చదవడం కంటే వారి గదిలో చదవడం అధిక ఉత్తమము అవుతుంది. తమ గదిలో కంటే నమాజ్ కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న ప్రాంతంలో చదవడం ఇంకా ఎక్కువగా బాగుటుంది.

అదే విధముగా మరొక కథనమును హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు.

లౌ అద్‌రక రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ మా అహ్‌దస న్నిసాఉ లమనఅహున్న కమా మునిఅత్ నిసాఉ బని ఇస్రాయీలా

(సహి బుఖారి, కితాబుల్ అజాన్)

ఒకవేళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నేటి మహిళలు అనుసరించుతున్న విధానాలను ఆ నాటి మహిళలు అనుసరించినచో బనీ ఇస్రాయీలీలు తమ మహిళలను అడ్డుకున్నట్లుగా హుజూర్ (స) వారిని తప్పకుండా మస్జిద్‌కు రాకుండా అడ్డుకునేవారు.

కావున ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా, మహిళలు తమ తమ గృహాలలో నమాజ్‌లు చదువుకోవడమే చాలా ఉత్తమం, శ్రేయస్కరం కూడ. గృహాలలో కూడ కుటుంబ సభ్యులు అటు ఇటు తిరుగు ప్రాంగణాల ముందు గాని, హాలులో గాని నమాజ్‌ను చదవకూడదు. వారు హాలులో నమాజ్ చదవడానికంటే తమ గదిలో చదువుకోవడం చాలా ఉత్తమం. మహిళలు మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ చదువుకోండి అనడం కంటే ఇదే ఉత్తమ మార్గం. అందుకే మహిళలు తమ తమ గృహాలలో నమాజ్ చదువుకోవడం చాలా మంచిది. వారు మస్జిద్‌కు తప్పకుండా వెళ్ళవలసిన అవసరం లేదు.

ఆ కాలంలో మహిళలు పురుషుల వెనుకాల నమాజ్ చదువేవారు. పురుషులు వారి ముందు వరుసలో ఉండేవారు. వారి కోసం నేడు ఏర్పాటు చేస్తున్న విధముగా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడేవి కావు. కావున పురుషులు వస్తూ పోతూ మహిళలను చూసేవారు కావచ్చును. బహుశా ఈ కారణం చేత కూడ మహిళలు ఇళ్ళలోనే నమాజ్ చదువుకోవాలని చూచించి ఉండ వచ్చును. ఆ కాలం దృష్ట్యా ఈ హదీస్ అనుకూలంగా ఉన్నప్పటికి నేడు కూడ మహిళలు మస్జిద్‌కు వెళ్ళుటకు బదులుగా ఇళ్ళలోనే నమాజ్ చదువుకున్నచో చాలా మంచిది. ఎందుకనగా ముందు ప్రస్తావించిన హదీస్ మహిళలు తమ తమ ఇళ్ళలో నమాజ్ చదువుకోవడం ఉత్తమమని తెల్పుచున్నది.

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ ఫిబ్రవరి 5, 2021)

సందేహపూర్వక ప్రశ్న: విడాకులు తీసుకునే మహిళ వ్యవధిని గూర్చి మజ్లిస్ ఇఫ్తా చేసిన సిఫారిస్సులు హుజూర్ అఖ్దస్ ముందు ప్రవేశ పెట్టబడినప్పుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ సమస్యకు చెందిన ధర్మశాస్త్ర ఆంశంను గూర్చి తమ లేఖ నవంబర్ 21, 2017న ఈ క్రింది సమాధానంను వ్రాసి పంపారు. ఈ క్రమంలో హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు:

పరిష్కార సమాధానం: ఈ ఆశంను ధర్మశాస్త్ర పరంగా చూసినచో నా దృష్టిలో ఖులాహ్ (భార్య తీసుకునే విడాకులు) మరియు తలాక్ (భర్త తీసుకునే విడాకులు)ల వ్యవధి భిన్నముగా గలదు. ఈ ఆంశంలో మజ్లిస్ ఇఫ్తా చేసిన సిఫారిస్సులను, ఆధారాలను పరిగణలోకి తీసుకోవడమే గాకుండా మరొక విషయాన్ని కూడ దృష్టియందుంచుకోవాలి. ఏ విధముగానైతే తలాక్ మరియు ఖులాహ్‌ల వివరణలు వేరు వేరుగా ఉంటాయో అదే విధముగా వాటి ఆదేశాలు కూడ వేరువేరుగా ఉంటాయి. తలాక్ అనే హక్కును అల్లాహ్ తాలా పురుషులకు ఇచ్చాడు. పురుషులు తమ హక్కును వినియోగించుకోవడం ప్రారంభించగానే అట్టి తలాక్ వ్యవధి ప్రారంభమవుతుంది. కాని ఖులాహ్ మహిళల హక్కు. ఆ హక్కును వారు ఖజా మాధ్యమంతో ఉపయోగించు కుంటారు. ఖజా ప్రకటన చేయనంత వరకు ఆ మహిళ ఖులాహ్ వ్యవధి ప్రారంభం కాదు. పైగా ఖజా క్రియాశీలత ఆ మహిళ దరఖాస్తూ చేసుకోవడం, ఇరుపక్షాల పెద్దవారి చర్చలు, భార్యభర్తల వాదనలు వినడం, ఆపై తీర్మాణం చేయడం వంటి ఆంశాలపై ఆధారపడి ఉంటుంది. కావున ఇందుకై 2, 3 నెలల సమయం పట్టవచ్చును. ఇదియే గాకుండా ఖులాహ్ వ్యవధిని తక్కువగా నిర్ధారించుడంలో గల ఆంతర్యమేమనగా ఖులాహ్ తరువాత మహిళలు గర్భం దాల్చినారా? లేదా? అనే విషయం తెలిసేంత వరకే వ్యవధిని నిర్ధారించడమైనది.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ ఇఫ్తా నివేదికను పరిశీలించి పైన పేర్కొన్న సమాధానమునే గాకుండా తలాక్ మరియు ఖులాహ్ వ్యవధికి ఉన్న వ్యత్యాసంను గూర్చి కూడ స్పష్టముగా వివరిస్తూ వితంతువు వ్యవధిని గూర్చి కూడ ఇలా తెలిపారు.

తలాక్ వ్యవధి సాధారణ పరిస్థితులలో మూడు ఋతుస్రావాలు అని ఎంతో స్పష్టమైన ఆదేశాలు పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇవ్వడం జరిగింది.

వల్ ముతల్లఖాతు యత రబ్బస్‌న బిఅన్‌ఫుసిహిన్న సలాసత ఖురూఇన్ (బఖ్రాహ్: 229) అనగా భర్త నుండి విడాకులు పొందిన మహిళలు మూడు ఋతుస్రావాలు పూర్తి అయ్యేవరకు వేచి ఉండాలి.

అదే విధముగా ఋతుస్రావం రాని మహిళలను గూర్చి మరల ఈ విధముగా తెల్పినది:

వల్లాయి యిస్‌న మినల్ మహిఝి మిన్ న్నిసాఇకుం ఇనిర్‌తబ్‌తుం ఫ ఇద్దతుహున్న సలాసతు అష్‌హురిన్ వ్వల్లాఇ లం యహిజ్‌న (తలాఖ్: 5)

అనగా మీ మహిళలలో ఎవరికైన ఋతుస్రావం నెలవారిగా రానిచో వారికి ఏదేని అనుమానం వచ్చినచో వారు మూడు నెలల సమయం వరకు వేచి చూడాలి. అదే విధముగా ఋతుస్రావం రాని మహిళలు కూడ.

అదే విధముగా గర్భం దాల్చిన మహిళల విడాకుల వ్యవధిని గూర్చి తెల్పుచూ మరల ఇలా తెల్పడం జరిగింది.

వ ఊలాతుల్ అహ్‌మాలి అజలుహున్న అన్ య్యజఅన హమలహున్న (తలాఖ్:5) అనగా గర్భం దాల్చిన మహిళలు ప్రసవం పూర్తి అయ్యేవరకు వేచి ఉండాలి.

కాని ఖులాహ్‌కు చెందిన వ్యవధిని గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన హదీస్‌లను పరిశీలించి చూసినచో తెలియునదేమనగా, హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ రజియల్లాహ్ అన్‌హు భార్య వారి నుండి ఖులాహ్ (మహిళలు తీసుకొను విడాకులు) తీసుకున్నది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళలను ఒక నెలసరి పూర్తి అయ్యేవరకు వేచి ఉండమని ఆదేశించారు.

(సునన్ తిర్మిజి, కితాబ్ అత్తలాఖ్ బాబ్ మా జాఅ ఫి అల్ ఖులాహ్).

కావున పవిత్ర ఖుర్‌ఆన్ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అహ్‌దీస్‌లను పరిశీలించినచో తలాఖ్ మరియు ఖులాహ్ యొక్క వ్యవధులు వేరు వేరుగా ఉంటాయని అర్థమవుతుంది. అందుకు గల కారణాలను, ఆంతర్యాలను కూడ పైన పేర్కొనడం జరిగింది.

ఇక చూచుకున్నచో వితంతువు యొక్క వ్యవధి. ఈ వ్యవధిని గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

వల్లజీన యుతవఫ్ఫౌన మిన్‌కుం వ యజరూన అజ్‌వాజన్ య్యతరబ్బస్‌న బిఅన్‌ఫుసిహిన్న అర్‌బఅత అష్‌హురిన్ వ అష్‌ర ఫ ఇజా బలఘ్‌న అజలహున్న ఫలా జునాహ అలైకుం ఫిమా ఫఅల్‌న ఫీ అన్‌ఫుసి హిన్న బిల్ మఅరుఫి వల్లాహు బిమా తఅమలూన ఖబీరు (బఖ్రాహ్: 235).

(తదుపరి సంచికలో )

| హదీస్ వాఖ్యములు | “ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను”<br>(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

(నివేదికలు)

పాశ్చాత్య దేశాలలో ఎక్కువ శాతం మరణాలు గుండెజబ్బులతోనే సంభవిస్తుంటాయి. వారి శరీరంలోని రక్త నాళాలలో అనగా దమనులలో క్రొవ్వు పేరుకొని పోతుంది. ఫలితముగా అవి పాడైపోతుంటాయి. అలా నెమ్మది నెమ్మదిగా రక్త ప్రసరణ ఆగిపోతుంది. ఒకవేళ అవి గుండెకు చెందిన నాళాలు అయినచో గుండె పోటు వస్తుంది. ఒకవేళ మెదడుకు చెందిన నాళాలు అయినచో పక్షవాతం వస్తుంది. కావున వాటిని గూర్చి ఒక క్రమ పద్ధతిలో తెలుసుకుందాము. ఒకవేళ ఏదేని రక్త నాళపు అంచు రంధ్రము పడినచో అక్కడ ప్లేట్ లెట్స్ ప్రోగు అవుతాయి. రక్త నాళాలు అనేక కారణాల వలన పాడైపోతుంటాయి. వాటిలో ఒక కారణం క్రొవ్వు పెరిపోవడం. ఇది రక్తంలో చెక్కర శాతం ఎక్కువగా ఉండడం వలన మరియు సిగరేట్ త్రాగడం వలన పెరిగిపోతుంది. అప్పుడు ప్లేట్‌లెట్స్ చెడిపోయిన రక్త నాళాల గోడ వద్ద ప్రోగై ఆ రంధ్రాన్ని మూసివేయుటకు ప్రయత్నిస్తాయి. ఆపై తమలో నుండి అనేక రకాలైన ప్రోటీన్స్‌ను బయటికి తీస్తాయి. వాటిని అవి గతంలోనే నిలువ చేసుకొని ఉంటాయి.

ఈ ప్రక్రియలో భాగంగా మోనోసైటీస్ మన ప్లేట్‌లెట్స్ వైపు తమ గమణాన్ని మార్చుకొంటాయి. ఫలితముగా మైగ్రేషన్ ప్రక్రియ ప్రారంభ మవుతుంది. అప్పుడు అదంతయు రక్త నాళపు గోడలోకి చేరిపోతుంది. ఆ సమయంలో మైక్రోపేజెస్‌గా పరివర్తనం చెందిన మోనోసైటీస్ మరియు ప్లేట్‌లెట్స్ ఆ క్రొవ్వును తినేసి ఫామ్ సెల్స్‌గా మారిపోతుంటాయి. అలా అవి తమలో క్రొవ్వును ప్రోగు చేసుకుంటాయి. ఏ స్థాయి మేరకు క్రొవ్వును అవి ప్రోగు చేసుకుంటాయో ఆ స్థాయి మేరకు అవి లావుగా అవుతుంటాయి. అలా రక్తనాళాలను ఇంకా ఇరుకుగా చేస్తాయి. ఈ ప్రక్రియ వలన జరిగే అతి పెద్ద నష్టము ఏమిటనగా, రక్తపు ప్రవాహం తగ్గిపోతుంది.

మరల ఆ విద్యార్థి ఈ విధముగా తెలిపెను: ఈ క్రమంలో మేము చేసిన పరిశోధన ఏమిటనగా, రక్త నాళాన్ని ఇరుకుగా చేసి గుండే జబ్బులకు కారణమవుచున్న ఈ ప్రక్రియను మనం అడ్డుకోవచ్చునా?. ఇందుకు రెండు విధానాలు గలవు. మొదటిది ప్లేట్‌లెట్స్‌లో నుండి ప్రొటీన్స్ వెలువడడంతోనే ఏదేని ఔషదం వలన వాటిని అంతమొందించాలి. రెండవది అలా కానిచో మోనోసైటీస్ లో ఉన్నటు వంటి వాటి రెసిప్టార్స్‌ను మూసివేయాలి. ఈ రెండు విధానాలను మేము అంటీ బాడీస్ మందుల ద్వారా పరీక్షించి చూశాము. ఫలితముగా వాటిని అడ్డకోవడం వలన మోనోసైటీస్‌ను తక్కువ మోతాద్‌లో వెలువడునట్లు అడ్డుకోవచ్చునని, ఫామ్ సెల్స్‌ల ఉత్పత్తిని తగ్గించ వచ్చునని తెలిసింది. ప్రస్తుతానికి ఈ పరిశోధన ప్రారంభదశలోనే గలదు. కావున మొదటి మందు మార్కెట్‌లోకి రావడానికి సమయం పట్టవచ్చును. అందువలన తక్కువ క్రొవ్వు ఉన్నటు వంటి అహారాన్ని తీసుకుంటూ, సిగరేట్ త్రాగకుండా ఉ ంటూ, వ్యాయామం చేసినచో గుండెజబ్బుల నుండి కాపాడు కోవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు:

సిగరెట్ నుండి దూరముండడం. వ్యాయమం చేయడం, తక్కువ క్రొవ్వు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవడం వంటివి చేయాలి. దక్షణ అమెరికాలో ప్రజలు క్రొవ్వుతో పాటు ఎద్దులు, బర్రెల మాంసంను కూడ తింటారు. కాని వారు ఆ ప్రాంతములో చాలా కష్టమైన పనులు చేస్తుంటారు. అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి మెక్సికోలో రెడ్ ఇండియన్‌లు ఉన్నారు. వారిలో గుండే జబ్బులు తక్కువగా ఉంటాయి. వారిలో కూడ క్రొవ్వు శాతం తక్కువగానే ఉ ంటుంది. పరిశోధన చేయగా తెలిసిన విషయమేమనగా అక్కడి ప్రజలు ఎక్కువగా పెరును సేకరిస్తుంటారు. రెండవది జైతూన్ నూనెను వాడుతుంటారు. జైతూన్ నూనే ఎక్కువగా ఉండే ప్రాంత ప్రజలలో గుండె జబ్బులు చాల తక్కువగా ఉంటాయి. ఎవరైన ఏ పని చేయకుండా ఇంట్లో తింటూ కూర్చున్నచో తప్ప మరెవరికి గుండె జబ్బులు ఉండవు. నేటి కాలంలో సౌకర్యాలు అధికముగా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి నుండి కొద్ది దూరం వెళ్ళటకు కూడ ఇక్కడి ప్రజలు కార్లలో బయటికి వెళ్ళుతారు. పూర్వకాలంలో సుదూర ప్రయాణాలను కూడ కాలి నడకనే చేసేవారు.

నేను ఘానాలో ఉన్నప్పుడు అక్కడ ఒక అహ్మదీయుడు నాకు ఇలా తెల్పినాడు. వారి తండ్రి గారు తమ పనిపై తక్కువలో తక్కువగా నెలకు రెండు సార్లు మరల తమ బంధువులను కలుసుకోవడం కోసం సుదూర ప్రయాణాలు చేసేవారు. వారు చేసే ప్రయాణాల దూరం సుమారుగా 70 మైళ్ళు ఉండేది. ఆ కాలపు ప్రజలు తినేవారు, త్రాగే వారు, వ్యాయామం చేసేవారు. పైగా నడిచేవారు. కాని నేటి కాలంలో మనం తినగానే కారులో కూర్చొని ఇంటికి చేరుకుంటాము. పైగా ఎంత పెద్ద కారు ఉంటే అంత గొప్పతనంను చూపించుటకు ప్రయత్నిస్తుంటారు. మా వద్ద ఇంత పెద్ద కారు ఉందని ప్రచారం చేస్తుంటారు. అంతేగాని మనం కారులో కూర్చొని ఇతరులపై గొప్పతనం చూపించుటకు చేసే ప్రయత్నంలో మన ఆరోగ్యాన్ని మనమే చెడగొట్టుకుంటున్నామని అర్థం చేసుకోవడం లేదు. అందుకే సైకిల్ తొక్కడం, వ్యాయామం చేయడం వంటివి చేయాలి. పట్టణాలలో గుర్రపు స్వారి మీరు చేయలేరు. చివరికి సైకిల్ తొక్కడమైన చేయండి. విద్యార్థు ఎక్కువ శాతం సైకిల్ తొక్కడంను అలవాటు చేసుకున్నచో చాలా ప్రయోజనాలు చేకూరును. యూ.కేలో చాలా మంది విద్యార్థులకు సైకిల్ తొక్కడమంటే చాలా ఆసక్తి గలదు. కొందరికి ఆ అలవాటు పిచ్చిగా మారింది. అలాంటి విద్యార్థులలో అనేకులు 10 నుండి 20 కిలోల బరువును తగ్గారు. ఫలితముగా వారి ఆరోగ్యము కూడ మెరుగైపోయినది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు:

పొగత్రాగేవారు ఎంత పిచ్చిగా వ్యవహరిస్తున్నారనగా, ఇది ప్రాణాంతకం అని వ్రాసిన కూడ త్రాగుతుంటారు. అందుకే అహ్మదీయ యువకులు పొగ త్రాగేవారిని నచ్చజెప్పి, బుజ్జగించి వారిని పొగ త్రాగకుండా చేయు ఒక కార్యక్రమమును కొనసాగించాలి. ఇది మీ ప్రాథమిక పరిశోధన. ప్రస్తుతం మీరు గుండెను తెరుచుట కోసం ఎంజోప్లాస్టి చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో మూలలు ఉన్న చోట ఇది కూడ కష్టతరమే అవుతుంది. అందుకు ఆ యువకుడు "హుజూర్ ఆ ప్రాంతములో బాలోనింగ్ చేస్తారని" వివరణ ఇచ్చాడు. మరల హుజూర్ అన్వర్ ఈ విధముగా తెల్పినారు: బాలోనింగ్‌లో కష్టతరమైనచో అప్పుడు బైపాస్ సర్జరీ చేస్తారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విషయాన్ని వివరిస్తూ స్టెమ్ సెల్స్‌లను కూడ విశదీకరించి చూచు ప్రక్రియ ప్రారంభమైనదని తెల్పినారు.

అందుకు ఆ యువకుడు కూడ " హుజూర్ ! అవును. సుమారుగా ఆ ప్రక్రియ కొనసాగుతున్నది. కాని కరోనరి హార్ట్ డిసెజ్‌ల కోసం తక్కువ శాతం. కాని గుండె చుట్టు ఉండే కండల బలహీనతను దూరం చేయుట కొరకు స్టెమ్ సెల్స్‌ను అధికముగా ఉపయోగిస్తున్నారు. ఇలా పాకిస్తాన్‌లో మరియు రబ్వాలో కూడ చికిత్స చేస్తున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్‌అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: గుండె జబ్బులు ఉన్నవారికి సహరి సమయంలో ఎక్కువగా ఇబ్బంది కల్గుతుందని చెప్పుకొస్తున్నారు. డాక్టర్ నూరి గారు ఈ విషయమై ఒక వ్యాసాన్ని వ్రాసారు. వారు ఆ వ్యాసంలో అలా బి జికిరిల్లాహి తత్‌మ ఇన్నల్ ఖులూబ్ అను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు. తహాజ్జుద్ నమాజ్ కొరకు మేల్కొనేవారిలో మరియు నమాజ్ తరువాత కొంత సమయమైన వ్యాయమం చేయువారిలో ఈ గుండె జబ్బుల శాతం తక్కువగా ఉంటుంది.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెల్పినారు: వైద్యశాస్త్రములో చాలా తక్కువ మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం 2.4% మాత్రమే. అందుకు సెక్రటరి తాలీమ్ గారు సమాధానమిస్తూ హుజూర్ ఎక్కువ మంది యువకులు ఇంజనీరింగ్ వైపు ఆసక్తిని కనబర్చుతున్నారు అని తెలుపడం జరిగింది. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇట్లు తెల్పినారు: ఇంజనీరింగ్ వైపు ఆసక్తి ఉన్నచో ఎన్ని భవనాలు వీరు నిర్మించగలరు. ప్రజలు ప్రాణాలతో ఉన్నప్పుడే కదా భవనాలలో ఉండేది. సౌకర్యాలు ఎక్కువగా

AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AHMADIPEDIA
AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
Search

mta INTERNATIONAL
WATCH LIVE
for children's classes, friday sermons, and more

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 23 SEP 2021 Issue No. 38.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

కల్పించచడం జరుగుతుంది. కాని ప్రయత్నాలు చేయడం లేదు. అహ్మదీయ యువకులలో అధికులు వైద్యరంగం వైపు ఆసక్తిని కనబర్చాలి.

మరొక యువకుడు పరిశోధనను వినిపించిన యువకుడిని కొన్ని ప్రశ్నలు అడుగుతూ ఇలా అన్నాడు. నా మొదటి ప్రశ్న ఏమిటనగా, కేవలం రెండు రకాల ప్రొటెన్స్‌లనే మీరు టార్గెట్‌చేస్తున్నారు. మీరు ఆ రిసప్టర్‌జ్‌నే టార్గెట్ చేస్తున్నారు. పైగా ఇవి అన్ని రకాల సెల్స్‌లలో మనకు కనిపిస్తాయి. అలాంటప్పుడు మీరు ఈ రిసప్టర్‌జ్‌ను ఎలా మూసివేయగలరు?.

అందుకు ఆ పరిశోధకుడు ఇలా సమాధానమిచ్చెను. సాధారణముగా రిసప్టర్‌జ్ యొక్క సంఖ్యను కూడ చూసుకోవలసిన అవసరం ఉన్నది. మొత్తానికి మోనోసైటెస్‌లో వీటి సంఖ్య గణనీయముగా గలదు. అదే విధముగా రిసప్టర్‌జ్ కూడ అధికముగానే గలవు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలా అనవసరముగా ఏ వస్తువును సృష్టించలేదు. బహుశా ఒక రిసప్టర్‌జ్‌ను మూసివేయవలసి వచ్చినప్పుడు వ్యాధి నిరోధక శక్తి కూడ పని చేస్తుంది. కొంత మేరకు అది నిరోధిస్తుంది. ఎక్కువ నష్టము ఎవరు చేకూర్చుతున్నారు అనేది ముఖ్యముగా చూడాలి. ముందుగా దానిని టార్గెట్ చేయాలి. దానిని టార్గెట్ చేయడం వలన బహుశా వ్యాధి నిరోధక శక్తి తన పనిని ప్రారంభించి, నష్టాన్ని కల్గించే వాటిని నిలువరించవచ్చును.

ప్రశ్నఅడిగిన విద్యార్థిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నీవు డాక్టర్‌వా? అని ప్రశ్నించారు. అందుకు ఆ విద్యార్థి నేను మాలిక్యూలర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రి చేశాను అని సమాధానము ఇచ్చెను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మరల ప్రశ్నించగా, ఆ విద్యార్థి " నేను ప్రోస్టేయిట్ క్యాన్సర్" విభాగంలో పని చేయుచున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఆ విద్యార్థితో ఆ విభాగంలో ఎలాంటి పరిశోధన చేస్తున్నారు?. బహుశా ఆ వ్యాధి 40 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్నటు వంటి వారి మధ్యలో వస్తుంది కదా!.

అందుకు ఆ విద్యార్థి ఇలా సమాధానమునిచ్చాడు. పశ్చిమ దేశాలలో మన దేశాల కంటే ప్రోస్టెయిట్ క్యాన్సర్ అధికముగా ఉన్నది. మనం ఆసియా ఖండానికి చెందినవారు. కావున మన జన్యువులలో ప్రొస్టెయిట్ క్యాన్సర్ జన్యువులు తక్కువగా ఉంటాయి. నేను ఎండ్రోజన్, పురుష హార్మోనుల విభాగంలో పని చేస్తుంటాను. దానిని మేము టార్గెట్ చేస్తున్నాము. ఎందుకనగా అది ప్రొస్టేయిట్ క్యాన్సర్‌లో కీలక పాత్రను పోషిస్తుంది. కావున దానిని మనం టార్గెట్ చేసినచో ప్రొస్టేయిట్ క్యాన్సర్‌ను మనం అడ్డుకోవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మరల ప్రశ్నిస్తూ ఇవియే గాకుండా మరేమైన కారణాలు ఉన్నాయా? అని అడిగారు.

అందుకు ఆ పరిశోధన చేసిన విద్యార్థి ఇలా సమాధానమిచ్చాడు. అవును ఉన్నాయి. ఎండ్రోజన్ రిసెప్టర్ ఒక రిసెప్టర్ అయినప్పటికి కాని అనేక వస్తువులు దానితో జోడించబడి యున్నాయి. అనేక సిగ్నలింగ్ పాత్‌లు ఉంటాయి. వివిధ పరిశోధకులు సిగ్నలింగ్ పాత్‌లను టార్గెట్ చేస్తుంటారు. నేను మాత్రం ఎండ్రోజన్ రిసప్టెర్‌ను మరియు వాటితో పాటు హెతో షాట్ ప్రొటీన్స్‌లను టార్గెట్ చేస్తున్నాను.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: నీవు ఒకే దానిని టార్గెట్ చేస్తున్నావా?. మరల నీవే ఆ ప్రశ్నను అతనిని కూడ అడుగుచున్నావు? వాస్తవానికి నీవు ఒకే దానిని ఎందుకు టార్గెట్ చేస్తున్నావు, మిగిలిన వాటిని ఎందుకు టార్గెట్ చేయడం లేదనే ప్రశ్న నిన్నే ప్రశ్నించడం జరుగుతుంది కదా?. అందుకు ఆ విద్యార్థి ఇలా సమాధానము నిచ్చాడు. హుజూర్ మా ముఖ్యమైన టార్గెట్ ఎండ్రోజన్ రిసిప్టెర్ మాత్రమే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: మీ ముఖ్య టార్గెట్ అయినటు వంటి ఎండ్రోజన్ రిసప్టెర్‌ను మీరు అధిక శాతం అదుపు చేసినచో వాటి ఫలితము 65 నుండి 70 శాతం వరకు అనుకూలముగా వచ్చినచో మీరు విజయం సాధించినట్లే కదా!. ఇదే మీరు అతనిని అడుగదలచినారా?. ఒకవేళ మీకు సాధ్యమైనచో మీరు విజయం సాధించినట్లే కదా!.

మరొక విద్యార్థి ఈ విధముగా వివరించాడు. నేను చేస్తున్నటు వంటి వైద్య పరిశోధన నాకు తెల్పునదేమనగా, మన శరీరంలో ఉన్నటు వంటి అమ్యూన్ కణాలు ఔషదాల ప్రభావం వలన నెమ్మది నెమ్మదిగా సరిగా పనిచేయడంను వదిలేస్తాయి. ఫలితముగా ఇంఫ్లూఎంజా వంటి రకరకాల జబ్బులు అధికముగా సోకుతున్నాయి. వాటి వలన చాలా నష్టము వాటిల్లును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు. బహుశా కొన్ని రోజుల వరకు ప్రాణాలను కాపాడుకోవచ్చును. సాధ్యమైనంత మేరకు జీవితాన్ని సరి చేసుకోవచ్చును. కొన్ని రోజులు ఎక్కువగా జీవించవచ్చును. సాధ్యమైనంత మేరకు జీవిత ప్రామాణికాన్ని మెరుగు పరుచుకోవచ్చును అని మాత్రమే అతడు అన్నాడు. అంతేగాని శాశ్వతమైన జీవితాన్ని పొందవచ్చునని అనలేదు కదా!. ఆ జీవితం పరలోకములో లభించును. అందుకోసం అల్లాహ్ తాలాను ప్రార్థించాలి. అందుకోసమే డాక్టర్ నూరీ గారు ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: అల్లాహ్‌ను ప్రార్థించేవారు ఎక్కువలో ఎక్కువ కాలంను జీవిస్తారు. లేదా చివరికి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండానే మృతి చెందుతారు.

మొత్తానికి ఈ ప్రశ్నకు సమాధానము అతనే ఇచ్చును. నేను కేవలం సాధారణమైన సమాధానమును ఇచ్చాను.

అందుకు ఆ విద్యార్థి కూడ ఇలా తెలియజేశాడు. హుజూర్ సరైన జవాబునే ఇచ్చారు. నేను కూడ ఈ సమాధానమే సరైనదని ఏకీభవిస్తున్నాను. ఇది కేవలం ప్రారంభ స్థితిలో అడ్డుకోవడం మాత్రమే. చివరికి ఎంజియోప్లాసిటి మరియు సర్జరి ద్వారనే చికిత్స చేయబడుతుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెల్పినారు: చివరికి సర్జరియే చికిత్సగా చేయుబడును. లేదా హుమ్యూని సిస్టమ్‌ను పెంచునట్టి హోమియోపతి ఔషదాలను ఉపయోగించాలి. శరీర హుమ్యూని సిస్టమ్‌ను ఉత్సాహపరుస్తుంది. ఆ తరువాత వాటి ద్వార వైద్యం చేయడం జరుగుతుంది. అందుకే ఆ వైద్యాన్ని చిహ్నాలతో కూడిన వైద్యం అంటారు. అప్పుడప్పుడు హోమియోపతిని కూడ ఉపయోగించాలి.

ఆ తరువాత గౌ॥ జహీర్ అహ్మద్ గారు తమ ప్రజంటేషన్‌ను ప్రదర్శించడం జరిగింది.

వీరు టెక్నికల్ యూనివర్సిటి ఫ్రైబెర్గ్ లో పి.హెచ్ డి విద్యార్థి.

## 126 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 126వ జల్సా సాలాన ఖాదియాన్‌ను దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించుకొనుటకు అనుమతినిచ్చారు. కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు సంకల్పశుద్ధితో ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యమును కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz